




నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
ఆదివారం 12 నవంబర్ 2023 : పేజీలు 11

# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**-ఉమ ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా**

**కడప బ్యూరో, మేజర్ న్యూస్:**భారతదేశ విద్యాప్రధాత మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, ఎంతోమంది మహానుభావులను ఆదర్శంగా తీసుకుని కులమత వర్గాలకు అతీతంగా ప్రజారంజకపాలన అందిస్తున్న మన సీఎంగారి కేబినెట్‌లో మొట్టమొదటి ముస్లిం మైనార్టీ ఉప ముఖ్యమంత్రిగా, మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రిగా పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను, 2005లో జస్టిస్ సచార్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లింలు చాలా వెనకబడి ఉన్నారని నివేదించారు కానీ ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదు, కానీ నాడు వైఎస్ఆర్ ముస్లింలకు రిజర్వేషన్లు తీసుకొచ్చారు, దాంతో ఎంతోమంది అవకాశాలు పొందారు, ఆ తర్వాత ఆయన తనయుడు మన సీఎం ముస్లిం మైనార్టీలకు రాజకీయ సాధికారత కల్పించారు, గతంలో చంద్రబాబు ఒక్క ముస్లిం ఎమ్మెల్యేనైనా గెలిపించుకున్నాడా, ముస్లింలపై కపట ప్రేమ చూపాడు, కానీ మన సీఎంగారు దేశంలో ఎక్కడా లేని విధంగా తన క్యాబినెట్‌లో 5 గురు ఉప ముఖ్యమంత్రులుగా చేశారు, అందులో నన్ను ఉప ముఖ్యమంత్రిని చేశారు, నలుగురు ముస్లిం ఎమ్మెల్సీలలో ఒక మహిళకు తొలిసారి అవకాశం ఇచ్చారు, ముస్లిం సోదరులు నలుగురిని ప్రభుత్వ సలహాదారులుగా నియమించారు, క్రైస్తవ సామాజికవర్గం నుంచి కూడా



ఒకరిని సలహాదారుగా నియమించారు, దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా సిక్కులకు సిక్కు కార్పొరేషన్, జైన్ సోదరులకు జైన్ కార్పొరేషన్ ఏర్పాటుచేశారు, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగినప్పుడే అభివృద్ధి ఫలాలు కూడా అందరికీ అందుతాయని నమ్మే వ్యక్తి మన సీఎం తాను నమ్మిన సిద్దాంతాన్ని చేతల్లో చూపించారు, 137 కార్పొరేషన్లలో 79 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చైర్మన్

మిగతా 2లో

# విద్యావ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడు మౌలానా

**- కలెక్టర్ గిరీష పిఎస్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** భారతదేశ విద్యా వ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ఆయన 136వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటిలోని ఎస్పీ కార్యాలయంలో భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం మరియు జాతీయ మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జిల్లా ఎస్పీ కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు మరియు స్వతంత్ర భారతదేశంలో మొదటి విద్యా శాఖ మంత్రి అయినా మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత దేశ విద్యా వ్యవస్థకు పునాదులు వేశారని, యుజిసి, ఐఐటీ, ఐఐఎంల స్థాపనలో కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యావ్యవస్థకు పునాదులు వేయడమే కాకుండా భారత దేశంలో మతసామరస్యానికి

మిగతా 2లో







## ఆలయ గాలిగోపురం నిర్మాణానికి విరాళం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్** :శనివారం భువనగిరి నరసింహ స్వామి ఆలయ గాలిగోపురం నిర్మాణానికి టిడిపి నేత గంట నరహరి 15 లక్షలు విరాళం .మరియు అన్నదానానికి మరో లక్ష 116000 వేల రూపాయలు అందజేత రెండు లక్షలు విలువ చేసే వెండి కిరీటి ధారణ విరాళం అందజేశారు. భువనగిరి పల్లెలో గంటా నరహరికి ఆ గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున పాల్గొన్న భక్తులు.పాల్గొన్నారు ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ భగవంతుడీ సేవా కార్యక్రమాలు చేయడం లో చాలా అనందం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు రత్న సభాపతి కుమారుడు నటరాజన్, రాజంపేట మండలం మాజీ ఉపాధ్యక్షులు నాగా సుధాకర్ రెడ్డి, ఊటుకూరు మాజీ సర్పంచ్ కంబయ్య గారి లక్ష్మీనరసయ్య, మన్నేరు లక్ష్మీ నరసయ్య, కంబయ్య గారి టైల్స్ నరసింహ, ఆలయ ధర్మకర్తలు జనసేన పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, మలిశెట్టి వెంకటరమణ, ఒంటిమిట్ట రాజంపేట మండల పార్టీ అధ్యక్షులు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు టిడిపి నాయకులు బొబ్బిలి రాయుడు, సిద్ధవటం టిడిపి నాయకులు నాగ ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** భారత జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని మదనపల్లి నియోజకవర్గం బాద్యులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.శనివారం మదనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భారతరత్న,ప్రముఖ స్వాతంత్రోద్యమ నాయకులు,భారత ప్రథమ విద్యామంత్రి అయిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి,పుష్పాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అడుగు జాడల్లో నడుద్దామని పిలుపు నిచ్చారు.రచయిత,కవి,పండితుడుగా,పత్రిక సంపాదకునిగా విద్యాభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడని కొనియాడారు.స్వాతంత్రం వచ్చిన మొదటి ప్రభుత్వంలో దశాబ్ద కాలానికిపైగా విద్యాశాఖ మంత్రిగా సేవలందించి,విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలు,సాహిత్యానికి చేయూత నిచ్చిన మహనీయుడని కీర్తించారు. అనంతరం డాక్టర్ ఎస్.కె.బాషా మాట్లాడుతూ మౌలానా 1888 నవంబర్ 11వ తేదీన పవిత్ర మక్కా నగరంలో జన్మించారని గుర్తు చేశారు.జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని అత్యంత సమర్ధవంతంగా నిర్వహించారని హిందూ,ముస్లిం ఐక్యత కోసం జీవితాంతం పరితపించిన వ్యక్తి గుర్తు చేశారు.ఆల్ హిలాల్,ఇండియా విన్స్ ఫ్రీడం అనే గ్రంథాలను రచించి ప్రజలు చైతన్యపరిచిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేంద్ర రెడ్డి,మహబూబ్ పీర్,సయద్,మహమ్మద్ అలీ,మహమ్మద్ రఫి,పవన్ కుమార్ రెడ్డి,అల్లాబక్షు తోపాటు పలువురు కాంగ్రెస్ యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభ్యున్నతి సాధ్యం

**- టిడిపి కుమ్మర శాలివాహన బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మదనాపు పోతులయ్య**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బీసీల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి కుమ్మర శాలివాహన బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మదనాపు పోతులయ్య పేర్కొన్నారు.టిడిపి రాష్ట్ర అధినాయకత్వం ఆదేశాల మేరకు చేపట్టిన బీసీల భరోసా బాట కార్యక్రమంలో భాగంగా ఆయన మదనపల్లికి చేశారు.ఇందులో భాగంగా పట్టణంలోని టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యాలయంలో కుమ్మర శాలివాహన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు ముదివేటి శ్రీరాములుతో కలిసి కుమ్మర శాలువాహన నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మదనాపు పోతులయ్య మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం కుమ్మరి శాలివాహనుల అభివృద్ధిని విస్మరించిందన్నారు.కుమ్మరి కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించకపోవడం బాధాకరమన్నారు.ఎన్నికల ముందు శాలివాహనులను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని విస్మరించిందన్నారు.శాలివాహనాలకు ప్రాధాన్యత నిచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాలివాహనులకు అన్నివిధాల పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో శాలివాహనులంతా ఏకతాటిపై నడిచి తెలుగుదేశం పార్టీ గెలుపును కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ ఓబులపతి, హిందూపురం పార్లమెంట్ కన్వీనర్ భానుకోట రామాంజనే యులు,స్థానిక నాయకులు భాస్కర్,హరి ప్రసాద్,పులివెందుల వెంకటేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మౌలానా ఆజాద్ అందరికీ ఆదర్శనీయం

**రాయచోటి, మెజర్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖామాత్యులు దివంగత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పునస్కరించుకొని అన్నమయ్య జిల్లా, రాయచోటిలోని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యుల ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, పిల్లలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమరంలో, తొలి విద్యాశాఖామాత్యులుగా ఆయన సేవలను వివరించారు. ఈ సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్లలో ముస్లిం మైనారిటీలకు కేవలం రెండు శాతం నిధులు మాత్రమే కేటాయించారని, దీన్నిబట్టి జగన్ ముస్లిం వ్యతిరేకమని స్పష్టమవుతోందన్నారు. మైనారిటీ దినోత్సవం నిర్వహించే హక్కు ఈ ప్రభుత్వానికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర జనాభాలో 10 శాతం ఉన్న మైనారిటీలను నిధుల కేటాయింపు పరంగా వైకాపా ప్రభుత్వం చిన్నచూపు చూసిందని, వక్స్ భూములను డిజిటల్ రీసర్వే చేయించి ముస్లింలకు ఉపయోగపడేలా కృషి చేస్తామన్న హామీని నెరవేర్చలేదని గుర్తుచేశారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని. స్థితిలో ఈ సర్కారు ఉందన్నారు. హజ్ హౌస్ సదుపాయం కూడా కల్పించ లేకపోయారని చెప్పారు. ముస్లిం మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సగీర్ తో పాటు, జిల్లా సభ్యులు ఇమ్రాన్, వసీం, షాహుల్. ఖదీర్, పాల్గొన్నారు.



## విద్యావ్యవస్థకు పునాదులు వేసిన మహనీయుడు మౌలానా

**(మొదటి పేజీ తరువాయి)**ప్రత్యేకగా నిలిచారని తెలిపారు. ఆయన చేసిన సేవలకు గాను 1992లో ఆయనకు భారతరత్న పురస్కారం తో సత్కరించారన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ మతసామరస్యాన్ని, ఉచిత విద్య యొక్క ప్రాముఖ్యతను దేశానికి చాటిన నాయకుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. జిల్లా ప్రజలందరూ మతసామరస్యంతో మెలగాలని పిలుపు నిచ్చారు. స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాల్ నందు మునిసిపల్ చైర్మన్ ఫయాజ్ భాష తో సహా పలువురు ప్రజా ప్రతినిధులు జాతీయ విద్యా దినోత్సవాన్ని మరియు మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

## కడుపునొప్పి తాళ్ల లేక వ్యక్తి ఆత్మహత్య

**రాజుపాళెంమేజర్ న్యూస్:** మండల పరిధిలోని వాసుదేపురం గ్రామానికి చెందిన బసిరెడ్డి కొండారెడ్డి (33) అనే వ్యక్తి కడుపునొప్పి ఇతర అనారోగ్య సమస్యల వల్ల జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు శనివారం రాజుపాళెం ఏ ఎస్ ఐ సుబ్బారెడ్డి తెలిపారు కలుపును నివారించే గడ్డి మందును సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు ఇతనికి చికిత్స నిమిత్తం కర్నూల్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు ఈ సంఘటనపై మృతుని తండ్రి రామిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు



## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**(మొదటి పేజీ తరువాయి)** పదవులు ఇచ్చారు, 12 మంది మైనార్టీలకు కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చారు, అనేకమందికి డైరెక్టర్లుగా ఇచ్చారు, పదవులలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ పదవి ముస్లిం మహిళకు ఇచ్చారు, స్థానిక సంస్థలలో అనేకమంది మైనార్టీలకు అవకాశం ఇచ్చారు, గతంలో ఇంతమంది మైనార్టీలు ఏనాడైనా ప్రభుత్వంలో ఉన్నారా, విద్య విషయానికి వస్తే మన సీఎంగారు విద్యార్థులను గ్లోబల్ చాంపియన్‌లుగా తీర్చిదిద్దుతున్నారు, సబ్‌ప్లాన్‌కు చట్టబద్దత కల్పించిన ప్రభుత్వం ఇది, హజ్ యాత్రికులపై ఆర్ధిక భారం విషయం సీఎంగారి దృష్టికి తీసుకెళితే 24 గంటల్లోనే జీవో రిలీజ్ చేసి ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించింది, అంతేకాదు 48 గంటల్లో ప్రతి యాత్రికుడి అకౌంట్‌లో రూ. 80 వేలు జమ చేసిన ఘనత మన సీఎంగారిది. ముస్లింలకు మేలు చేసినవారిని ఎన్నడూ మరవరు, నాడు వైఎస్సార్ ఇప్పుడు మీరు మాకు మేలు చేశారు, సమసమాజ స్థాపనే లక్ష్యంగా శ్రమిస్తున్న మన సీఎంగారు ఏపీని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే క్రమంలో నాలుగు దశాబ్ధాల పాటు సీఎంగా ఈ రాష్ట్రాన్ని పాలించే శక్తిని ఇవ్వాలని అల్లాని ప్రార్థిస్తున్నాను.

## వైద్యులు నిబద్ధతతో పనిచేయాలి

**-జిల్లా కలెక్టర్ విజయరామరాజు..**

**కడప, బ్యూరో మేజర్ న్యూస్:** వైద్యులు నిబద్దతతో పనిచేయాలని ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సూచించారు. శనివారం కలెక్టరేట్ సభా భవన్‌లో ఆరోగ్యశ్రీ అనుబంధ ఆస్పత్రుల ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు,పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వైద్యులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్‌లు మౌర్య భరత్వాజ్, ప్రత్యూష, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ బాలంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు వైద్యాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలని వైద్యులకు సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష లో గుర్తించిన కుష్ఠ, క్షయ కేసులను వరుసగా ప్రతినెల మొదటి వారం పరీక్షలు నిర్వహించాలన్నారు. గుర్తించిన వాటికి వెంటనే మందులు అందించాలని జిల్లా లెప్రసి.టిబి అధికారులను ఆదేశిం చారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ కేసులను నిర్లక్ష్యం చేస్తున్నారని,సరిగా చూడటం లేదని పీ.హెచ్.సి డాక్టర్లు వ్రాసిన మందులనే ఇస్తున్నారని ప్రజల నుండి పిర్యాదులు వస్తున్నాయని. అలాంటి ఆసుపత్రులపై హాస్పిటల్స్ పై కఠిన చర్యలు చేపడతామని, ఆరోగ్యశ్రీ గుర్తింపు రద్దు చేస్తామని తెలిపారు.అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల యందు పనిచేసే డాక్టర్లు విధులు నిర్వహించవలసిన సమయం లో స్వంత క్లినిక్ ల యందు పనిచేస్తే వారిపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ప్రవేట్ క్లినిక్ ల యందు నిఘా ఉంచి నివేదికలు అందించాలని అసిస్టెంట్ కలెక్టర్లను ఆదేశించారు. అలాగే బిపి,సుగర్ వంటి ఆరోగ్య సమస్యలపై ఏఎన్ఎం, ఆశ లు ప్రత్యేక దృషిసారించి ప్రతి రోజు మానిటరింగ్ చేయాలన్నారు. మండలాల వారీగా రక్త పోటు, మధుమేహం జబ్బులు ఎక్కువ కావడానికి గల కారణాలను అనాలసిస్ చేయాలని డాక్టర్లకు సూచించారు. పిల్లలలో గుర్తించిన 4 (పుట్టుకతో వచ్చే లోపాలు, వైకల్యం వంటి రోగాలు) 18 కేసులకు ప్రత్యేక నైపుణ్యం కల్గిన చిన్న పిల్లల డాక్టర్ల తో డి.సి హెచ్.ఎస్, జి.జి.హెచ్ సూపర్డెంట్ ద్వారా వాహనం ఏర్పాటు చేసి ఇంటివద్దకే డాక్టర్లను పంపించాలని అన్నారు. కోఆర్డనేటర్ కి తెలిపారు. అందరూ ఆరోగ్యశ్రీ యాప్ చేసుకోవాలని ప్రమాదాలు జరిగినా సమయం లో దగ్గరలో ఉన్న నెట్‌వర్క్ ఆసుపత్రులను తెలుపుతుందని కావున అందరూ వినియోగించుకోవాలని సూచించారు. సచివాలయాల వారీగా వంద శాతం ప్రజలు ఆరోగ్య శ్రీ యాప్ ఉపయోగించేటట్లు వైద్యాధి కారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసీహెచ్ఎస్ డాక్టర్ హిమదేవి, జీజీహెచ్ సూపర్డెంట్ డాక్టర్ రమాదేవి, డిబిసీస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సునీత, ,జిల్లా ఇమ్ము నైజేషన్ అధికారి డాక్టర్ ఉమా మహేశ్వర రావు, జిల్లా లెప్రోసి అధికారి రవిబాబు, కడప డిప్యూటీ డిఎంహెచ్ఓ లక్ష్మీకర్, బద్వేల్ డిప్యూటీ డిఎంహెచ్ఓ చంద్రహస్ రెడ్డి ,పులివెందుల డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధాకర్ రెడ్డి,జమ్మలమడుగు డిప్యూటీ డిఎంహెచ్ఓ శివ ప్రసాద్ రెడ్డి,డెమో భారతి , మనోరమ జిల్లా మలేరియా అధికారిని,ప్రభుత్వ,ప్రైవేట్ ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల వైద్యులు, మండల వైద్యాధికారులు,హెల్త్ ఎడ్యుకేటర్లు పారామెడికల్ కంటి వైద్య అధికారులు,పీహెచ్ సి వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఒక సమస్యను తీర్చడానికి కొత్త సమస్యలను సృష్టించకండి?



**దువ్వూరు, మేజర్ న్యూస్ :**దువ్వూరు మండల కేంద్రంలోని సచివాలయం 2 పరిధిలో మారుతీవీదిలోని శ్మశానానికి వెళ్లేదారిపై వర్షం నీరు నిలిచి దారిపై వెళ్లేందుకు ఇబ్బందులు ఉన్నాయని ఆ సమస్యను పరిష్కరించాలని కోరడంతో స్పందించిన అధికారులు అక్కడ సిమెంట్ రోడ్డు నిర్మాణం మెదలు పెట్టారు. ఇప్పుడు సమస్య ఏంటంటే అక్కడ సిమెంట్ రోడ్డు నిర్మించడం వల్ల రోడ్డు పై నీరు నిలవకున్న చుట్టుపక్కల వున్న పక్క వీధుల్లో నీరు నిలబడుతుంది సమస్యను పూర్తిగా పరిష్కరించకుండా ఒక సమస్యను తీర్చి మరో సమస్యను అధికారులు సృష్టిస్తున్నారు. గతంలో ఇందిరానగర్ వద్ద రోడ్డు వేసినప్పుడు ప్రొద్దుటూరు రోడ్డు పై నిరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అలాకాకుండ అధికారులు సమస్యను పూర్తిగా ఆ ప్రాంతంలో వర్షపు నీరు నిలువకుండా, నీరు వెళ్లేందుకు ఏర్పాట్లు చేయకుంటే భవిష్యత్తులో పరిస్థితి మరింత అధ్వానంగా తయారౌతుంది, ఇప్పటికైన అధికారులు ఎదైనా రోడ్లు నిర్మించె టపుడు వర్షంనీరు వెళ్లేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## అధికారాలు లేని పదవులిచ్చి ప్రభుత్వం మైనారిటీ డే జరుపుకోవడం విడ్డూరం



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖామాత్యులు దివంగత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పునస్కరించుకొని అన్నమయ్య జిల్లా, రాయచోటిలోని మండిపల్లి భవన్ లో రాయచోటి తెలుగుదేశం నాయకులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, మౌలానా అబుల్ కలాం సేవలను మండిపల్లి కొనియాడారు. ఈ సందర్భంగా మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 ఎన్నికల ముందు ముస్లిం మైనారిటీ, దళితుల వర్గాలను నమ్మించి, గంపగుత్తగా ఓట్లు దండుకొని అధికారం చేపట్టిన తరువాత ముస్లిం మైనారిటీ, దళిత వర్గాల సంక్షేమాన్ని గాలికొదిలి తీవ్ర అన్యాయం చేశారు. ముస్లింలకు ఎన్నికలకు ముందు దుల్హన్ పథకం, ఇస్లామిక్ బ్యాంక్, మైనారిటీ కార్పోరేషన్, ముస్లిం విద్యార్థుల విదేశీ విద్య పథకాన్ని నిర్వీర్యం, రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం, ముస్లిం మైనారిటీలపై ఎన్నడూ లేని విధంగా భౌతిక దాడులు, మానసికంగా వేదనకు గురిచేసి వారిని ఆత్మహత్యలకు పాల్పడే విధంగా చేయడం జగన్ సర్కారుకే చెల్లిందని ధ్వజమెత్తారు. ముస్లింలకు అధికారం లేని అలంకారప్రాయ పదవులిచ్చి, యావత్తు ముస్లిం సమాజాన్ని నట్టేట ముంచారని, గత సంవత్సరం మైనారిటీ డే లో బహుమతులు ఇచ్చి, వారికి మొన్నటి వరకూ కూడా నగదు ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడం దారుణమని, ముస్లింల సంక్షేమం వదిలి నేడు మైనారిటీ డే ను నిర్వహించే నైతిక హక్కు వైసిపి ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డితో పాటు మైనారిటీ నాయకులు మస్తాన్, ఇమ్రాన్, మహమ్మద్, షాహుల్, వెంకటరామిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు పలువురు పాల్గొన్నారు.

## బాస్కెట్ బాల్ క్రీడాకారులకు జ్ఞాపికలు ప్రదానం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బాస్కెట్ బాల్ టోర్నమెంట్ క్రీడాకారులకు పావని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ బి.ఏ.రాజు స్వామి ముగింపు కార్యక్రమంలో జ్ఞాపికలు ప్రదానం చేశారు.శనివారం తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట మండలం అంగళ్ళు విశ్వం కళాశాల నందు జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 67వ ఆంధ్రప్రదేశ్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్బాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఏ.రాజు స్వామి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు,క్రీడలలోను తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలల్లోను మంచి ప్రతిభను ప్రదర్శించి ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలని ఆకాంక్షించారు.క్రీడాకారులు అనతి కాలంలోనే ఉన్నత శిఖరాలను అందుకోవడంతోపాటు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు గౌరవం దక్కుతుందన్నారు.





## ప్రాచీన పద్ధతులే ప్రామాణికం

**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** ప్రాచీన పద్ధతులే ప్రామాణికం చేతి వృత్తుల వారు తయారు చేస్తున్నటువంటి ప్రమిదలకే అధిక ప్రాధాన్యతనిస్తూ సాంప్రదాయాలు కొనసాగే విధంగా సింహాద్రిపురం దీపావళి పండుగవస్తే చాలు మహిళలు పెద్ద ఎత్తున మట్టి ప్రమిదలను కొనుగోలు చేసి వాటిలో దీపాలను వెలిగించడం ఆనవాయితీగా వస్తోంది. గతంలో నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని గ్రామాల్లో మట్టితో తయారు చేసిన ప్రమిదలను విక్రయించేవారు. కాలక్రమేనా. కుండలు, ప్రమిదలు తయారు చేసే వారు తగ్గిపోవడంతో రాజస్థాన్ నుంచి మట్టి ప్రమిదలు కొనుగోలు చేసి విక్రయాలు. జరుపుతున్నారు. సింహాద్రి పురం మండలం బుద్దయ్యపాలెంలో రాజస్థాన్ నుంచి తెచ్చిన మట్టి ప్రమిదలు చిన్న ప్రమిదల నుండి టెంకాయ ఆకారంలో ఉన్న దీపాల వరకు అల్లావుద్దీన్ దీపాలు, రంగురంగుల మట్టి దీపాలు, లక్ష్మీ దీపాలు, గణపతి దీపాలు, లాంతర్ దీపాలు, తులసికోట దీపాలు, కలకత్తా డిజైన్ పింగానీ మట్టి ప్రమిదలు, రకరకాల మట్టి ప్రమిదలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ ప్రమిదలను కొనుగోలు చేసేందుకు




మహిళలు ఆత్యాసక్తి చూపుతున్నారు. 14వ తేదీ నుంచి కార్తీక మాసాలు మొదలు కానున్న నేపథ్యంలో ఈ పరమిదలకు భలే గిరాకీ ఉన్నట్లు చెప్పవచ్చు. కార్తీక మాసంలో వేకువ జామునే మహిళలు స్నానాలు ఆచరించి ఇళ్ల ముంగిట మట్టి ప్రమిదలలో మూడు రకాల నూనెలను పోసి మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగిస్తారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి

**కడపబ్యూరో, మేజర్ న్యూస్:**స్వతంత్ర సమరయోధుడు భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా సేవలందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ ను మరవకూడదు అని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గం మాజీ ఇంచార్జి వివిఎస్ అమీర్ బాబు అన్నారు, కోపరేటివ్ కాలనీలోని తన కార్యాలయం నందు ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు ముస్లింలకు ఎంతో పవిత్ర స్థలమైన మక్కా నందు ఆయన జన్మించడం ఎంతో గర్వకారణం అని ఆయన అన్నారు మన భారతదేశానికి విద్యాశాఖ మంత్రిగా తన సేవలందించినందుకు ఆయన జయంతి సందర్భంగా విద్య దినోత్సవం నిర్వహిస్తున్నామని ఆయన గుర్తు చేశారు ఎంతో ఉన్నతమైన భారతరత్న బిరుదు పొందడం ఎంతో విశేషమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆసరాలి అబ్బుల్ రాయల్ కరిముల్లా సిటీ టిడిపి ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య అడ్వకేట్ ఎల్ శివ శంకర్ రెడ్డి సిటీ యువజన అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రహిమాన్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.





## బాణసంచా దుకాణాన్ని సీజ్ చేసిన అధికారులు

**పీలేరు మేజర్ న్యూస్:**పీలేరు పట్టణంలోని చిత్తూరు రోడ్డు కాకతీయ స్కూల్ సమీపంలో లైసెన్సు లేకుండా బాణసంచా అమ్ముతున్న దుకాణాన్ని సీఐ మోహన్ రెడ్డి, అగ్నిమాపక అధికారి ఎస్ మస్తాన్ సాహెబ్, రెవిన్యూ సిబ్బంది వీఆర్వో ఎర్రయ్య, కవిత ఉమ్మడిగా కలిసి బాణాసంచా షాపులు సీజ్ చేశారు. వీటి విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉందని అధికారులు తెలిపారు ప్రతి సంవత్సరం రెవెన్యూ అధికారులు పోలీసు అగ్నిమాపక అధికారుల అనుమతితో మార్కెట్ కమిటీ ఆవరణంలో బాణసంచా దుకాణాలను పెట్టుకొని విక్రయిస్తున్నారు. అయితే దీనికి విరుద్ధంగా ఎలాంటి అధికారులు అనుమతి లేకుండా బాణసంచాను అక్రమంగా అమ్మకాలు చేస్తున్నడంతో విషయం తెలుసుకున్న అధికారులు ఈ దుకాణాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

## బాణాసంచా విక్రయదారులు నిబంధనలు మేరకు లైసెన్స్ కలిగి ఉండాలి

**పీలేరు మేజర్ న్యూస్:** దీపావళి పండుగను ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని అగ్నిమాపక అధికారి షేక్ మస్తాన్ తెలిపారు. మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన టపాకాయల దుకాణాలను శనివారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన



దుకాణాలను జనావా సాలకు, విద్యాసంస్థలకు, హాస్పిట ల్స్ కు దూరంగా అధికారులు సూచించిన ప్రదేశంలోనే బాణా సంచా విక్రయాలు జరగాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాల మధ్య కనీస నిర్దిష్ట దూరం ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలి.

మాట్లాడుతూ బాణాసంచా తయారుచేయు/విక్రయించే దుకాణాదారులు ఎవరైనా అనుమతి లేకుండా బాణ సంచా/టపాసులను ఇళ్లల్లో, షాపులలో, జన సముదాయాల మధ్య గోడౌన్‌లలో స్టాకు అనుమతి లేకుండా నిల్వలు చేసిన లేదా లైసెన్సు లేకుండా అనధికార విక్రయాలు జరిపిన, బాణాసంచా విక్రయించే దూకణదారులు అగ్నిమాపక అధికారులు సూచించిన నియమనిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. బాణాసంచా విక్రయించే దుకాణదారులు ఈ క్రింది నియమనిబంధనలను తప్పని సరిగా పాటించాలని బాణాసంచా నిల్వచేసే కేంద్రాల నిర్వాహకులు, తయారీ చేసేవారు, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలి. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటినీ తప్పనిసరిగా పాటించాలన్నారు. పై వాటిలో విధులు నిర్వహించే వారికి అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.బాణాసంచా విక్రయ ప్రతి దుకాణం వద్ద అగ్ని నిరోధక సిలెండర్లు, తగినంత పొడి ఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో ఉండాలి. మైనర్లను బాణసంచా నిల్వచేసే కేంద్రాల వద్ద మరియు తయారీ లేదా విక్రయ పనుల్లో వారి పనులు చేయించరాదు. లైసెన్స్ కలిగి ఉన్న విక్రయిదారులు లైసెన్స్ లేని వారికి విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవించినా, దానికి లైసెన్స్ దారులదే పూర్తి బాధ్యత వహించాలి. లైసెన్స్ కలిగిన విక్రయాదారులు తమ లైసెన్స్ ను దుకాణం వద్ద తప్పనిసరిగా అందరికీ కనిపించే విధముగా ఉంచాలి. అనుమతి పొందిన దుకాణదారులు అధికారులు సూచించిన సమయాల్లో మాత్రమే విక్రయాలు జరపాలి. అదే విధంగా దీపావళి రోజున సాయింత్రం 5 గంటల తరువాత ఎటువంటి అమ్మకాలను జరపరాదు. ఎక్కువ ధరలకు బాణాసంచాలు అమ్మకాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## వైకాపా పాలనలో అరాచకం ఫుల్ - అభివృద్ధి నిల్

**- ఏపీకి చంద్రబాబు పాలన ఎంతో అవసరం**

**- మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వైకాపా నాలుగన్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో అరాచకం ఫుల్ – అభివృద్ధి నిల్ అని మదనపల్లె మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు షాజహాన్ బాషా వెల్లడించారు.శనివారం స్థానిక బెంగళూరు బస్టాండులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు.వైకాపా నిర్వహించే సమావేశాలకు డ్వాక్రా మహిళలను బలవంతంగా తరలించడం దుర్మార్గమన్నారు.డ్వాక్రా వ్యవస్థను నిర్వీరం చేసిన ఘనత వైకాపాదేనన్నారు.అభయహస్తం పథకం ఏమైందని,డ్వాక్రా మహిళలు చనిపోతే దహన ఖర్చులకు ఇచ్చే రూ.5 వేలు ఎందుకు ఇవ్వలేదన్నారు.వైకాపా విధానాలతో రైతులు,కార్మికులు,కర్షకులు ఇలా అన్నివర్గాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.మరీ ముఖ్యంగా ముస్లింలకు ముఖ్యమంత్రి జగన్ తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఏడాది అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ముస్లింల అభివృద్ధి కోసం జగన్ 26 వేల కోట్లు ప్రకటించారని,ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా విడుదల చేయకపోవడం ముస్లింలపై వారికున్న ప్రేమకు నిదర్శనమన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి చంద్రబాబు పాలన ఎంతో అవసరమన్నారు.ఇప్పటికే ప్రజలు వైకాపా పాలనతో విసిగిపోయారని,వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బాలుస్వామి,నవీన్ చౌదరి,నాదెళ్ల శివన్న,నాగూర్ వలి,షంషీర్,ఇంతియాజ్,పూలకుంట్ల హరిబాబు,వేమయ్య,గిరీష్ కుమార్,రెడ్డి బూ మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిమితికి మించి టపాకాయల విక్రయాలు

**ఓకే ఇంట్లో రెండు మూడు లైసెన్సులు**

**మామూలు మత్తులో సంబంధిత అధికారులు**

**ఒక వీరబల్లిలో ఏడాదిలో కోట్లలో టపాకాయల విక్రయాలు**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** దీపావళి పండుగకు టపాకాయల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. టపాకాయలపై ఎమ్మార్పీ ధరలను ఎక్కువగా చూపిస్తూ కొనుగోలుదారులకు తక్కువ ధరలకు ఇస్తున్నామని బిల్లులు వేస్తూ ఏడాదిలో కోట్ల రూపాయలు విక్రయాలు కొనసాగిస్తున్నారు. మామూలు రోజులలో కూడా లారీలతో సరుకు తెప్పించి గోదాముల్లో నింపుకొంటూ మాది నిరంతర లైసెన్స్ అంటూ పేరుతో పండుగలకు తిరునాళ్లకు పలు శుభకార్యాలకు విక్రయిస్తూ కోట్ల రూపాయలు జేబులు నింపుకుంటున్నారని ఆరోపణలు రానే వస్తున్నాయి. బిల్లులు అడిగితే ఏం చేసుకుంటారు బిల్లులు అంటూ చిత్తు కాగితాలపైనే బిల్లులు వేసి పంపుతున్నారు. సన్నగా అధికారులు మాత్రం ఈనాడు పర్యవేక్షణ చేసి నిబంధనలకు విరుద్ధంగా టపాకాయల గోడౌ న్ లలో విక్రయాలు జరుగుతున్నాయా లేదా సక్రమంగా జరుగుతున్నాయఅన్న తనిఖీ చేసిన దాఖలాలు లేవని విమర్శలు రానే వస్తున్నాయి. గతంలో కుమ్మరి జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించి దుకాణా దారులను తమ కార్యాలయంలో సంప్రదించాలని వెళ్లిపోవడం జరిగింది. అంతేకాకుండా ఉన్నట్లు సమాచారం. అయితే లైసెన్సులకు ఎంతవరకు అనుమతి ఉంది రెన్యువల్ అయిందా లేదా అన్న విషయాన్ని సంబంధిత అధికారులే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. వీరబల్లిలోని అధికంగా పాకాల విక్రయాలు ఎక్కువగా అన్నమయ్య జిల్లాలోని వీరబల్లి మండలంలోని ఎక్కువగా జరుగుతుంటాయని చుట్టుపక్కల మండలాలైన సుండుపల్లి రాయచోటి సంబేపల్లి చిన్నమండెం గాలివీడు అక్కిరెడ్డిపల్లి ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎక్కువగా వీరబల్లికి వచ్చి తపాకాయలు కొనుగోలు చేసుకుని వెళ్తుంటారు. అయితే వీరబల్లిలో తక్కువ ధరకు టపాకాయలు దొరుకుతాయనీ ఎమ్మార్పీ ధరలు ఎక్కువగా ఉన్న ప్పటికి చిత్తు పేపర్ పైన బిల్లులు వేస్తూ తక్కువగా వేస్తూన్నామని కొనుగోలుదారులకు ఎలాంటి బిల్లు ఇవ్వ కుండా నడ్డి విరుస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎంతో వీరబ ల్లి మండలంలోనే టపాకాయల విక్రయ దారులైన యజమానులు ఇప్పటికే కోట్లు గడించారన్న ఆరోపణలు రానే వస్తున్నాయి. సంబంధాలు మాత్రం విక్రమ్ రోజున వచ్చి మామూలు వసూలు చేసుకునే కాకుండా చిన్న స్థాయి అధికారులకు టపాకాయలు కూడా తీసుకెళ్లడంతో ఆ దుకాణాంతారులపై ఎలాంటి చర్యలు ఉండవని చెప్పుకుంటున్నారు ఏది ఏమైనా టపాకాయల దుకాణాలకు లైసెన్సుల్లో ఉన్నాయా లేవా 2016 లేవా అమ్ముతున్నారా సరియైన బిల్లులు ఉన్నాయా లేవా అని చూసిన దాఖలాలు ఎన్నడు లేవని పలువురు చర్చించుకుంటున్నారు.



## మైనార్టీ దినోత్సవం పురస్కరించుకొని పలువురికి సన్మానం



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:**మూలాన ఆజాద్ జయంతిని పురస్కరించుకొని మైనార్టీ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆల్ మేవా అన్నమయ్య జిల్లా శాఖ ఈ సందర్భంగా పలు శాఖలో సేవలందించిన వారికి వారి సేవలను గుర్తించి ఘనంగా సన్మానించడం జరిగినది సన్మాన గ్రహీతల్లో పి నజీర్ ఖాన్ రిటైర్డ్ లెక్చరర్ డైట్, పి నవాబులిఖాన్ విశ్రాంత ఉపాధ్యాయుడు, ఎస్ ఇంతియాస్ జూనియర్ అసిస్టెంట్, జాబీర్ క్రిష్ జరియా ఫౌండేషన్, ఎస్ హబీబ్ డి వో సిసి, అష్రఫ్ అలీ పంచాయతీ సెక్రెటరీ, మహబూబ్ బాషా మానవతా సేవా సమితి, ఇసాక్ ఐకె స్కూల్ కరస్పాండెంట్, నజీర్ భాష డోనార్ మల్లూరు సర్పంచ్, హాఫీస్ ఫర్హాన్ బ్లడ్ రిలేషన్స్ రాయచోటి, మరియు కె హబీబుల్లాఖాన్ ప్రెసిడెంట్ అంజుమన్ తర్రఖి ఉర్దూ ఉన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె హబీబుల్లాఖాన్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన జీవితాన్ని దేశ సేవ కోసం మరియు విద్య ఉన్నతి కోసం త్యాగం చేశారని వీరిని ఆదర్శంగా తీసుకుని ముస్లిం సమాజంలో మరియు మైనారిటీలలో విద్యాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఆల్ మేవా అధ్యక్షులు పి జుబేర్ ఖాన్ మాట్లాడుతూ మైనార్టీ ఉద్యోగాల్లో ఉన్న సమస్యలను అలమేవ తన వంతుగా కృషిచేసి పరిష్కరించే దిశగా సహకరిస్తుందని అన్నారు మరియు గత సంవత్సరం అల్ మేవా అన్నమయ్య జిల్లా శాఖ జరిపిన మైనార్టీ దినోత్సవం రోజున మన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గారికి మైనార్టీ భవనాన్ని నిర్మించాలని కోరి ఉన్నారు మరలా వారిని ఈ వేదిక నుంచి కోరుతున్నాం మైనార్టీ భవనాన్ని నిర్మించాలి మరియు మూలనా అబుల్ కలాం ఆజాద్ పేరుతో ఒక సర్కిల్ ను నామకరణం చేయాలని, ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నవారు మహమ్మద్ అలీ ఆజాద్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్, ఇలియాస్ రూట జిల్లా వైస్ ప్రెసిడెంట్, జకరియ పి ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు, మునవర్ ఎస్ టి యు బాధ్యులు, గఫార్ వైస్ ప్రెసిడెంట్ ఆల్ మేవా అన్నమయ్య జిల్లా, మహమ్మద్ హాషిం ఆర్గనైజింగ్ సెక్రటరీ, సిబాతుర్ రెహమాన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆల్ మేవా మరియు ఉపాధ్యాయులు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగస్తులు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

## సీనియర్ సిటిజన్స్ అవార్డుల గ్రహీతలకు ఘన సన్మానం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా సీనియర్ సిటిజన్స్ అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం మదనపల్లె పట్టణం స్థానిక జీఆర్టీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో జరిగింది.శనివారం ఏ.పి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణ అధ్యక్షతన కార్యదర్శి కరుణాకర్,కోశాధికారి ఉస్మాన్ సాబ్,వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్,శకుంతలమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టరు రాజేష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీనియర్ సిటీజన్స్ అనారోగ్యానికి గురికాకుండా ఆరోగ్యంగా ఉండటం కోసం అవలంబించాల్సిన పద్ధతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు ఎన్.ముని గోపాల కృష్ణ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమస్యలను రాష్ట్ర స్థాయి,జాతీయస్థాయిలో పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం అన్నమయ్య జిల్లా స్థాయిలో అవార్డు గ్రహీతలకు డాక్టరు రాజేష్ కుమార్ దుశ్శాలువ,జ్ఞాపికలతో ఎన్.ముని గోపాలకృ, జిల్లా విశ్రాంత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి,జగన్ మోహన్,శకుంతలమ్మ,శంకర య్యలను సత్కరించారు.అదేవిధంగా అవార్డు గ్రహీతలు డాక్టర్ రాజేష్ కుమార్లను పూలమాల, శాలువ,జ్ఞాపికలతో లతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రొఫసర్ శ్రీనివాసులు, డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు,కుమార్, ఎన్.వి.నాయుడు, సరస్వతమ్మ, కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.కాగా కృష్ణమూర్తి, శకుంతలమ్మలను ప్రోగ్రామ్ ఆర్గనైజర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉస్మాన్ జమ ఖర్చులను వివరించి సభ్యుల ఆమోదం పొందారు.కార్యదర్శి గత మాసపు మినిట్స్ చదివి వినిపించారు.

## నెర్రెలు చీలిన చిట్వేలిబ్రిడ్జి

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని ఆర్ఎంబి రోడ్డు పరిస్థితి గుంతలు ఎక్కువగా కావడంతో ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు ఆర్ఎంబి రోడ్డు చిట్వేల్ బ్రిడ్జి దగ్గర తాత్కాలికంగా రోడ్డు దెబ్బతినడంతో ఈ చిన్న చిన్న సంఘటనలే అతి పెద్ద బ్రిడ్జిలకు ప్రమాదకరమేమోనని ప్రజలు భయపడు తున్నారు కొన్ని సంవత్సరాల నుంచి సమస్య ఉన్నప్పటికీ కనీసం చర్యలు తీసుకోకపోవడం ఎంత నిర్లక్ష్యమో అర్థం చేసుకోవచ్చు కనీసం నెలలో పోల్చాలి అన్న ఆలోచన కూడా వారికి రాకపోవడం బాధాకరం బ్రిడ్జి పైన ఒక లైను తారు రోడ్డు వేసిన కొంతవరకు వాటిని తగ్గించవచ్చేమోమరియు వైయస్సార్ విగ్రహం దగ్గర వచ్చే మలుపు పూర్తిగా దెబ్బ తినడంతో గుంతలు ఏర్పడడంతో వాహనదారులకు చాలా కష్టతరంగా సంబంధిత శాఖ వారుసమస్య పరిష్కారం పట్ల శ్రద్ధ చూపడం లేదని తీవ్రస్థాయిలో విమర్శలు ఉన్నాయి పాత చర్చి దగ్గరలో కులడానికిసిద్ధంగా భారీ వృక్షం ఎండిపోయి ప్రమాదగంటికలు మోగిస్తున్న వారు కన్నెత్తి కూడా చూడకపోవడం అక్కడ ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు వారి సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం రోడ్డుపైకి చెట్లు పెరిగి వచ్చిన వాటిని తొలగించకపోవడం వాహనదారులకు ఇబ్బందిగా ఉంది అని సంబంధిత గ్రామాల ప్రజలు తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేస్తూ అధికారులను విమర్శిస్తున్నారు.

## ఎన్నిసార్లు ప్రారంభిస్తారు ముఖ్యమంత్రి గారు

**-కడప జిల్లా కరువును సీఎం దృష్టికి తీసుకుపోలేని ప్రజాప్రతినిధులు**

**-విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ పులిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి**



**కడప సిటీ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల పర్యటనలో కడప అన్నమయ్య జిల్లా రెండు రోజుల పర్యటనలో పెల్లిళ్లు ప్రారంభించిన వాటినే తిరిగి మరల ప్రారంభించారని తెలుగుదేశం పార్టీ పులిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెల్లిళ్లు, ప్రారంభించిన వాటినే ప్రారంభించడానికే సీఎం వచ్చారని తెలిపారు.పది శాసనసభ స్థానాలు ఇచ్చిన స్వంత జిల్లా పై శ్రద్ధ ఇదేనా.అని ఆయన ఎద్దేవ చేశారు. ప్రారంభించిన వాటికి ఏమైనా పురోగతి సాధించార అంటే అతి గతి లేదని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇచ్చిన జీవోలకు దిక్కే లేదని ఆయన తెలిపారు.కంపెనీ ప్రతినిధులతో శాలువాలు కప్పించుకోవడం తప్ప స్టీల్ ప్లాంట్ తెచ్చారా..తండ్రి ప్రారంభించిన రైల్వే లైన్ వద్దని లేఖ రాసిన ఘనత సీఎం జగన్ దే ప్రజల ఆశలు, ఆకాంక్షలను నిరాసపరచారు ఏనాడైనా అభివృద్ధి పై అధికారులతో చర్చించారా కరువు విలయతాండవం చేస్తుంటే హిందూపురం సభలో లేదని చెప్పడాన్ని బట్టి చూస్తే రైతులపై చిత్తశుద్ధి లేదని అర్థమవుతుంది.కరువు పరిస్థితులను ఏదుర్కోనే పరిజ్ఞానం ప్రణాళిక లేని వ్యక్తి సీఎంగా ఉడటం దురదృష్టకరం..సీఎం గో బ్యాక్ అంటూ పులివెందుల ప్రజలే అంటున్నారంటే మీ పరిస్థితి ఏమిటో అర్థమవుతుంది..కరువు పరిస్థితులపై మంత్రులు సీఎం కు వివరించండి.. లేదంటే పదవులకు రాజీనామా అయినా చేయండి..రైతులను నాశనం చేయద్దని మంత్రులకు హితవు. పలికారు

# కరువు సహాయక చర్యలు సత్వరమే చేపట్టాలి



**– ప్రత్యామ్నాయ వ్యవసాయ ప్రణాళికలను వెంటనే రూపొందించాలి**

**పాడ నిధుల ఖర్చుపై సమాచారం కరువైంది – టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి**

**పులివెందుల మేజర్‌న్యూస్ :** గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యల్ప వర్షపాతం నమోదై కరువు కరాల నృత్యం చేస్తున్న పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వం గ్రహించి రైతాంగాన్ని ఆదుకునే విధంగా కరువు సహాయ చర్యలను మరియు ప్రత్యామ్నాయ ప్రణాళికలను వెంటనే రూపొందించాలని పులివెందుల అభివృద్ధి పదం అంటూ మాట్లాడుతు న్నటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాడ నిధుల ఖర్చుపై వివరాలు అడిగితే ఎమ్మెల్సీ వ్యక్తికే ఇవ్వనటువంటి పరిస్థితులు కలవని, ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటనకు సంబంధించి జిల్లాకు ఒరిగింది ఏమీ లేదు అంటూ టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు పత్రికలు అందించినటువంటి సమాచారం మేరకు జిల్లాలో రెండు రోజుల ముఖ్యమంత్రి పర్యటనలో జిల్లాకు ఏమి జరిగింది లేదని, జిల్లాలో ఖరీఫ్ ముగించే నాటికి రబీ ప్రారంభం నాటికి వర్షాభావ పరిస్థితులు లేక భూగర్భ జలాలు అడుగంటి అధిక మొత్తంలో బీడు పొలాలు దర్శనం ఇస్తున్నాయని ఇటువంటి నేపథ్యంలో జిల్లా పర్యటన సందర్భంగా ఎంపీలు గాని ఎమ్మెల్సీలు గానీ ప్రజా ప్రతినిధులు గానికనీసంముఖ్యమంత్రికి జిల్లా పరిస్థితులు వివరించే ప్రయత్నం ఎవరు చేయడం లేదని, ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి కూడా కరువు పరిస్థితులపై సమీక్ష నిర్వహించే ప్రయత్నం కూడా చేయడం లేదని, తనకు సంబంధం లేని విషయం అయినటువంటి కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం కింద కనీసం పంట వేయకపోయినా 25% కరువు బత్యం అందేదని, అలాంటి పరిస్థితులను ముఖ్యమంత్రి రూపుమాపి వైయస్సార్ పంటబీమాపథకాన్ని రూపొందించడం జరిగిందని, ఈ పథకం ద్వారా కేవలం పంట వేస్తేనే మరియు ఈ క్రాపింగ్ నమోదు అయితేనే, పంట నష్టపోతేనే, పరిహారం అందుతుందని అసలు పంట వేసే పరిస్థితులు కూడా జిల్లాలో లేకపోవడంతో వైయస్సార్ పంటల భీమా పథకం ఏ మేరకు రైతాంగానికి మేలు చేకూరుతుందో ముఖ్యమంత్రి తెలియజేయాలని అన్నారు. పులివెందుల అభివృద్ధి గురించి పేర్కొంటున్నటు వంటి ముఖ్యమంత్రి తన తండ్రి హయాంలో పట్టణ అభివృద్ధి కొరకు విద్య సంస్థలు, పరిశ్రమలు వచ్చేందుకు జేఎన్టీయూ మరియు ఐవీ కార్ పరిశ్రమలకు సంబంధించి భూములు ఇచ్చినటువంటి రైతాంగానికి నేటి వరకు కూడా వారికి పరిహారం అందని పరిస్థితులు ఉన్నాయని, పట్టణ పరిధిలో పాడ అభివృద్ధి పనుల పేరుతో అనేకమంది బిల్లులు చేయించుకుంటున్నారని ,అభివృద్ధి పనులకు సంబంధించివివరాలను తెలియజేయాలంటూ ఒక ఎమ్మెల్సీగాప్రయత్నించి నప్పటికీ జిల్లా అధికారులు గానీ, పాడ అధికారులు గానీ సమాధానం ఇవ్వలేనిపరిస్థితిలోఉన్నాయని అన్నారు. ఇటువంటి పరిస్థితులు దేనికి సంకేతం అని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రైతాంగ కరువును నివారించి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

# అబుల్ కలాం ఆజాద్ గొప్ప దేశభక్తుడు



**వేంపల్లె మేజర్ న్యూస్:** మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప దేశభక్తుడని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియా డారు. శనివారం వేంపల్లెలో మౌలానా ఆజాద్ 143 వ జయంతిని కాంగ్రెస్ నాయ కులుఘనంగానిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయ నిరాకరణఉద్యమం,ఉప్పుసత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలోపాల్గొని దాదాపు 10 సంవత్సరాల పాటు జైలు జీవి తాన్ని గడిపిన స్వాతంత్ర్య సమరయోధుడు, అసలు సిసలైన దేశభక్తుడు ఆజాద్ అని అన్నారు. 1940 నుంచి 1946 వరకు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. అలాగే 1947-1958 వరకు తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రిగా దేశానికి ఎనలేని సేవ చేశారని, హిందూ-ముస్లిం ఐక్యత, మత సామరస్యం కోసం కృషి చేసిన మహనీయుడనితులసిరెడ్డి అన్నారు.మౌలానాజాతీయవాది, నిగర్వి, నిరాడం బరుడ, అరబ్బీ, పర్షియన్ భాషల్లోగొప్ప పండి తుడు..భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న బిరుదు ప్రదానం చేసిందన్నారు. ఆయన పుట్టినరోజైన నవం బర్ 11 వ తేదీనజాతీయ విద్యాదినోత్సవంగా ప్రకటిం చడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ సుబ్రమణ్యం,ధృవకుమార్ రెడ్డి, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు, వినయ్, మధురెడ్డి, వెంకట్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**నిరాశ పరిచిన సిఎం జిల్లా పర్యటన..** ఈనెల 9,10 తేదీల్లో ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో జిల్లా ప్రజలకు తీవ్ర నిరాశ పరిచిందని తులసిరెడ్డి విమర్శించారు. జిల్లాలోని 35 మండలాల్లో కరువు విలయతాండవం చేస్తోందన్నారు. జిల్లాలోని కరువు పరిస్థితిపై సమీక్షించి, అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి సహాయక చర్యలు చేపడుతారని ప్రజలు భావించగా.. అది జరగలేదని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. అలాగే ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లు ముఖ్యమంత్రి పర్యటన వల్ల ప్రయాణికులు, డ్వాక్రా మహి ళలు, విధ్యార్థులు అసౌకర్యానికి గుర య్యారని చెప్పారు. సిఎం పర్యటన వద్దూ.. అంటూన్నారన్నారు. పుల్లన పులివెందుల సంతకు పోనూ పోయాడు..రాను వచ్చాడు వట్టి చేతులతో అన్నట్లు జగనన్న పర్యటన అని తులసిరెడ్డి అన్నారు.

# పిల్లలు టపాకాయలు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించండి...



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** టపాకాయలు కాల్చే టప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంచార్జ్ అగ్నిమాపకాధికారి శివయ్య ప్రజలకు సూచించారు. నూలు దుస్తులు ధరించి జాగ్రత్తగా కాల్చాలని, చిన్నపిల్లలు కాల్చేటప్పుడు పక్కన పెద్దలు ఉండి జాగ్రత్తగా కాల్చేలా చూడాలని సూచించారు. టపాకాయలు గడ్డివాములు మీద పడకుండా, చెత్త నిలువ ఉండే చోట కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫైర్ జరిగిన వెంటనే ఆర్పి వేయడం, మంటలు పెద్దవైతే తమకు సమాచారం అందజేయాలన్నారు. ములకలచెరువు అగ్నిమాపక కేంద్రం పరిధిలో 24 టపాకాయలు దుకాణాలకు అనుమతి మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా చూడాలని ఇంచార్జ్ అగ్నిమాపక అధికారి తెలిపారు.



# సంక్షేమ సారధికి సహకరించండి

**మంచి జరిగితేనే అండగా ఉండండి – రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి**

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా నవరత్నాల పథకాల ద్వారా అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న సంక్షేమ సారధి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని తన పథకాల ద్వారా మంచి జరిగితేనే ఆశీర్వదించాలంటూ ముఖ్యమంత్రి నినాదానికి అండగా నిలవాలని స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ ఆంధ్రప్రదేశ్ లో జగనన్న ఎందుకు రావాలి కా ర్యక్రమాలు నిర్వహించారు. సంద ర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా అర్హులైన అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కి అండగానిలవాల్సినఅవసరంఎంతైనాఉన్నదని ఇంటింటాప్రచారంలో పేర్కొం టూ అర్హత కలిగి ఉండి సంక్షేమపథకాలుపొందేందుకు ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జే సి ఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి, కౌన్సిల్ కొండలరావు, డేనియల్ బాబు, కన్వీనర్ రమేష్, సుబ్బరత్నమ్మ, శ్రీరామ్, సంపత్, రమేష్, సూరి,కిషోర్, వాలం టీర్లు, గృహ సారధులు ఇతర వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# దుష్ట శిక్షణ, శిష్ఠ రక్షణకు ప్రతీక దీపావళి

**ప్రతి ఇంటా ఆనందదివ్వెలు వెలగాలి, కొరముట్ల,**



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** దీపావళి పండుగ దుష్ట శిక్షణ శిష్ఠ రక్షణకు ప్రతీకగా దీపావళి నిలుస్తుందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. జ్ఞానానికి, ఆనందానికి , వికాసానికి, విజయాలకు ప్రతిరూపం దీపావళి అని పేర్కొన్నారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తిల శోభావాళి అని, ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఈ దీపావళి అని ఆయన తెలిపారు. దీపావళి అంటే దీపాల వరుస ఈ దీపావళి ఆంధ్రప్రదేశ్‌కువిజయాలవరుసకావాలనిఆయనఆకాంక్షించారు. ప్రజలందరికీ సకలశుభాలు,శాంతిసౌభాగ్యాలు,అష్టైశ్వర్యాలుఅందాలని,ప్రతి ఇంటా ఆనందపుకాంతులువెదజల్లాలని,అజ్ఞానాంధకారాలుతొలగివిజ్ఞానపువెలు గులు, ఆనందదివ్వెలువెలగాలనిఆయనఆకాంక్షించారు.మనరైల్వే కోడూరు నియోజకవర్గంఅన్నిరంగాలలోఅభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ప్రభుత్వ విప్,శాసనసభ్యులుకొరముట్ల శ్రీనివాసులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# టిడిపిలోకి 20 కుటుంబాలు చేరిక



**కొండాపురం మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో కొండాపురం మండలం పి అనంతపురం గ్రామానికీచెందినపలుకుటుంబాలు టిడిపి తీర్థాన్ని పుచ్చుకున్నాయి శనివారం రోజున జమ్మలమడుగు ఇన్చార్జి భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు తెలుగుదేశంపార్టీలోచేరారు.రామచంద్ర రెడ్డి, హరి మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, రాజగోపాల్ రెడ్డి,దామోదర్ రెడ్డి, హనుమంతు రెడ్డి, రాజా రెడ్డి, కిషోర్, సురేంద్రరెడ్డి,అజయ్‌కుమార్‌రెడ్డి,రామిరెడ్డి,వెంకట రమణ, వెంకటస్వామి, జగన్ మోహన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శివ, సన్ని,రవి, కార్తీక్ కుటుంబాలను భూపేష్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జమ్మలమడుగు ఇంచార్జ్ భూపేష్ రెడ్డి మాట్లాడుతూ టిడిపితోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తుఉంటుందని ఆయన తెలిపారు. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో టిడిపి బలోపేతాని చేసి భూపేష్ రెడ్డి గెలుపు కోసం తాము కృషిచేస్తామనిఈసందర్భంగాతెలిపారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటు అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, మండల అధ్య క్షుడు గండూరు నాగేశ్వర్రెడ్డి మహిళా అధ్యక్షురాలుఇందిరమ్మమండలఅధ్యక్షురాలుపద్మజ, కార్యకర్తలు , పాల్గొన్నారు

# “మన బూతే మన భవిష్యత్” కార్యక్రమం

**పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు – టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల**

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** శనివారం నాడు రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలంలోని ఒంటిమిట్ట యూనిట్ నెంబర్-13 పరిధిలోని 45,46,47,48,49,50 బూత్ కన్వీనర్లతో ,కమిటీ సభ్యులతో, బియల్‌ఏలతో “ఓటర్ వెరిఫికేషన్”పై సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అలాగే ప్రతి బూత్ లో కెయస్‌యస్ పూర్తి చేయాలి., భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలోనిర్వహించి ప్రతి కుటుంబానికి రిజిస్ట్రేషన్ చేసి భవిష్యత్తు గ్యారెంటీ పత్రాన్ని అందజేయాలని తెలియజేశారు., ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ మరియు సంబంధిత యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, బియల్‌ఏలు పాల్గొన్నారు



# మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో పవనన్న ప్రజా బాట కార్యక్రమం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణం ఆకుల వీధి, కొలిమి వీధి, బండ్రాలు వీధి,గ్రామంలో జనసేన రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం 125వ రోజు పవనన్న ప్రజా బాటకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మలిశెట్టి జనసేన నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి జనసేన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పంతులు చేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన అధినేతకు పవన్ కళ్యాణ్ కు ఓట్లు వేసి జనసేన పార్టీని అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. ఎక్కడ చూసినా దౌర్జన్యాలు గుండా రాజకీయాలు దోపిడీలు చేస్తూ వైకాపా పాలన కొనసాగుతుందని తెలిపారు ఎదురు తిరిగిన వారిపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని నానా రకాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారని వివరించారు.ఈసారి మళ్లీ జగనే అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలు బతకలేరని వివరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు భాస్కర్ పంతులు, కత్తి సుబ్బరాయుడు, పోలిశెట్టి శ్రీనివాసులు, కొత్తూరు వీరయ్య ఆచారి ,గోపి,నారా కిషోర్ ,జనసేన వీర మహిళలు జడ్డ శిరీష, మాధవి ,తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయండి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రంధాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంధాలయ అధికారి ఆఫ్రిది జన విజ్ఞాన వేదిక జిల్లా కార్య వర్గ సభ్యులు దాదాపీర్, ఖాసీమ్ వల్లి, గఫార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక గ్రంధాలయం లో గ్రంధాలయవారోత్సవాలపైవారు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర గ్రంధాలయ శాఖ వారి ఆదేశాల ప్రకారం నవంబర్‌నెల14నుండి20వతేదివరకుగ్రంధాలయవారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాసరచన,వక్తృత్వ,క్విజ్‌తదితరపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.పాఠశాలలోలభ్యంకాని పలురకాల పుస్తకాలు గ్రంధాలయంలో విద్యార్థులకోసంఅందుబాటులోఉంచామన్నారు. కార్యక్రమంలో పాఠకులు లక్ష్మి నారాయణ, రంగనాయకులు, అలీ బాషా తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములు పాదయాత్ర

**వేంపల్లె మేజర్‌న్యూస్:** అయ్యప్ప స్వాములు వేంపల్లె నుంచి గండిక్షేత్రం వరకు పాదయాత్ర చేశారు. శనివారం స్థానిక రామ్మోహన్ గురు స్వామి పీఠం నుంచి జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం వరకు అయ్యప్ప నామస్మరణతో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ధృవకుమార్ రెడ్డి స్వామి మాట్లాడుతూ స్వామి మాల వేయడంతో ఎన్నో సంవత్సరాల పుణ్యం లభిస్తుందని, దైవ స్మరణతో మతబేధాలు లేకుండా అన్ని మతాల వారు పాల్గొని దీక్షలు చేస్తున్నారన్నారు. అలాగే అయ్యప్ప స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని అయ్యప్పస్వామి గండి వీరాంజనేయ స్వామిని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, ఆర్కే బద్రీ, జయరామిరెడ్డి, మోహన్ రెడ్డి, మధురెడ్డి, తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు



పాదయాత్ర నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

# ఖరీఫ్, రబీ పంటలకు ఇన్సూరెన్స్ మంజూరు చేయండి

రైతు సమస్యలపై సిఎంకు వినతిపత్రం సమర్పించిన కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి- సానుకూలంగా స్పందించిన సిఎం జగన్



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఖరీఫ్, రబీ సీజన్ లలో రైతు పండించిన పంటలకు ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని వేంపల్లె వైకాపా మండల కన్వీనర్, ఏపిఐఐసి డైరెక్టర్ కె.చంద్రఓబుల్ రెడ్డి సిఎం జగన్ ని విన్నవించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా ఇడుపులపాయలో ఆయన ముఖ్యమంత్రిని కలిశారు. అనంతరం రైతు సమస్యలపై సిఎంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది తీవ్రమైన అనావృష్టి, వర్షాభావం కారణంగా ఖరీఫ్ లో వేసిన పత్తి పంటకు సరైన దిగుబడి రాక రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, అలాగే రబీ సీజన్ లో వర్షాలు లేక పండించిన పత్తి, పెసర, ఉద్ది పంటలతో పాటు తదితర పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సిఎం జగన్ కు వివరించారు. పంటలు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వాటికి సంబంధించిన ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి ఆయన అభ్యర్థించారు. అంతేకాకుండా గతేడాది 2022 లో పత్తి పంటకు ఇన్సూరెన్స్‌మంజూరైందని,కానీ వేంపల్లె మండలంలోని దాదాపు 120 మంది రైతులకు పత్తితో పాటు ఉల్లి పంటలకు ఇన్సూరెన్స్ రాలేదని, వాటిని కూడా మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని సిఎంనుకోరారు. అందుకు సాను కూలంగా స్పందించిన ముఖ్యమంత్రి డిసెంబర్ నెలాఖరు కల్లా ఇన్పుట్ సబ్సిడీ మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే ఖరీఫ్, రబీ సీజన్ లలో సాగు చేసిన పత్తి, పెసర, ఉద్ది పంటలకు వచ్చే ఏడాది ఇన్సూరెన్స్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సాయినాథ్ శర్మకు సేవారత్న అవార్డుతో అభిమానుల ఆనందోత్సాహాలు

**చెన్నూరు మేజర్ న్యూస్:** కమలాపురం పట్టణానికి చెందిన మాజీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,పుణ్య భూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీబట్ల సాయినాథ్ శర్మకు భారతదేశ నీతి అయోగ్ సోషల్ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖ సంస్థ నుండి సేవా రత్న డాక్టరేట్ అవార్డు ప్రకటించడం పట్ల చెన్నూరుమండలానికి చెందిన ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన అభిమానులు తుపాకులజనార్దన్‌రెడ్డి,గురుమహేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, శివారెడ్డిలు విలేకరులతో మాట్లాడుతూ కరోనా కష్ట కాల సమయంలో కాశీభట్ల సత్య సాయినాధశర్మ చేసిన సేవలు మరువలేనివ న్నారు. ఆయననిరంతరం ప్రజాసేవకే అంకితమై ఉన్నారని అలాంటి మహోన్నతమైన వ్యక్తికి సేవరత్న డాక్టరేట్‌కు ఎంపిక కావడం చాలా సంతోషకర మన్నారు.ఈ అవార్డులు ఆయన వ్యక్తిత్వానికి మరింత సంతోషాన్నిచ్చి మరిన్ని సేవా కార్యక్ర మాలు చేపట్టేందుకుదోహదపడతాయని వారన్నారు. నిజంగా ఇలాంటి ప్రకటన వెలువడిన తర్వాత కాశీ బట్ల సత్య సాయినాధ శర్మ అభిమానులకు ముందే దీపావళి వచ్చినట్లు ఉందని అభిమానులు అందరూ కూడాసంబరాల్లోతేలిపోయారన్నారు.ఈ సంద ర్భంగాఅభిమానులుఆయనకుశుభాకాంక్షలు తెల పడానికిఆయనస్వగృహానికిక్యూ కట్టారని దీపావళికి ముందే దీపావళి జరిగినంత సంబరంగా అనుచరులు,కార్యకర్తలు శుభాకాంక్షలతో



సాయి నాథ్ శర్మ కార్యాలయం సందడిగా మారిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన తుపాకుల జనార్ధన్ రెడ్డి,గురు మహేశ్వర్ రెడ్డి,వి. వీర శివారెడ్డి,రాజారెడ్డి,చెంగా బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పథకం ద్వారా త్రాగునీటి అవసరాలకు పనులు వేగవంతం చేయాలి



– వై. విష్ణు ప్రీతమ్ రెడ్డి

**కడప సిటీ మేజర్‌న్యూస్:** కడప నగరానికి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఆర్టిఐ.21-6-2023. ప్రకారం 1.50 టీఎంసీల లు నీటిని అమృత్ 2.0 పథకం ద్వారా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రిజర్వాయర్ నుండి కడప నగరానికి త్రాగునీటి అవసరాలకు కేటాయిం చారు. కావున సంబంధించిన అధికారులు పనులను త్వరితంగా చేపట్టి నగర ప్రజలకు వేసవికాలంలో త్రాగునీటి అవసరాలు ఇబ్బంది లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ నగరఅధ్యక్షులువిలేకరుల సమా వేశంలో ఈ సందర్భంగా ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మళ్లీ అప్పు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంలో మళ్లీ 1000 కోట్లు అప్పు తీసుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ప్రకటన ద్వారా తెలుస్తుంది. రిజర్వ్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా, కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఈ-కుబేర్)ద్వారా 500 కోట్లు (15 సంవత్సరాల వ్యవధి) 500 కోట్లు (19 సంవత్సరాల వ్యవధి) అప్పు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఈ అప్పులు రాష్ట్ర బడ్జెట్ పై తీవ్ర ప్రభావం చూపుతాయని కంట్రోల్ అండ్ ఆడిటర్ జనరల్ ప్రస్తావించినా ప్రభుత్వం తీరు మార్చుకోవడం లేదని, 2023-24 (ఏప్రిల్‌నుండి అక్టోబర్ వరకు) ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతీసుకున్నఅప్పులనుఆర్థికమంత్రి ద్వారా లేదా సంబంధిత అధికారుల ద్వారా ప్రజలకు వివరించాలని శ్వేత పత్రం విడుదల చేయాలని పారదర్శకంగా అన్ని వివరాలు ప్రభుత్వ వెబ్ సైట్లో ఉంచాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడియాసమావేశంలో పాల్గొన్న వారు రాష్ట్రకార్యదర్శులుచీకటిచార్లెస్, వెంకట రమణారెడ్డి,బీసీసెల్‌రాష్ట్రఉపాధ్యక్షులుకొపూరి శ్రీనివాసులు,నేషనల్‌స్టూడెంట్‌యూనియన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు పాల్గొన్నారు.

# అబుల్ కలామ్ ఆజాద్ అసలు పేరు మొహిద్దిన్ అహ్మద్



ఘనంగా నివాళులు అర్పిస్తున్న అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు

**రాయచోటి ,మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. అతని అసలు పేరు 'మొహిద్దిన్ అహ్మద్'అబుల్ కలాం అనేది బిరుదు అని ఆజాద్ కలం పేరు అని డీసీసీ అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ అన్నాడు. శనివారం డీసీసీ మైనార్టీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అబుల్ కలాంఆజాద్135జన్మదినోత్సవాన్ని పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, కేక్ కట్ చేసి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ ఆలియా బేగం ఖైరుద్దీన్ అహ్మద్ లకు 1888 నవంబర్ 11న మక్కాలో మౌలానా జన్మించారన్నారు. మన దేశంలో విద్య అభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారిఅబుల్‌కలామ్‌ఆజాద్‌అని ఆయన కొనియాడారు. అనంతరం పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీక్, డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్‌అలీఖాన్ మాట్లాడుతూ 1947 ఆగస్టు15 నుండి అంటే స్వాతంత్రం వచ్చిన నాటి నుండి 1958 ఫిబ్రవరి 2 వరకు కేంద్ర విద్యాశాఖ మంత్రిగా సేవలం దించారనివారు చెప్పారు. అబుల్‌కలామ్‌కేంద్రమంత్రిగాఉన్న సమయంలోఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు స్థాపించబడ్డాయని, ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చింద న్నారు. అబుల్ కలామ్ ఆజాద్ సేవలను గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయనపుట్టినరోజునుజాతీయ విద్యా దినోత్సవంగా నిర్ణయి ంచిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ మీదున్న ఏ పథకాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందో ఆ పథకాలనుమళ్లీ 2024లో రాహుల్ గాంధీ ప్రధాని అయిన వెంటనే పునః ప్రారంభించి అమ్ములు పరుస్తామని అన్నారు. జిల్లా సెక్రెటరీ యహియా భాష,మీడియాచైర్మన్‌నరేష్,మాజీ పట్టణ అధ్యక్షుడు దర్బార్ భాష, మండల అధ్యక్షులు రమణ, నూరుల్లా. ఎండి రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమం మరచిన ప్రభుత్వం : సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమమే



**పులివెందుల మేజర్‌న్యూస్ :** అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిరంకుశ వైఖరి మారకపోతే ఉద్యమం చేపట్టక తప్పదని ఎస్టీయు రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి,జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి పేర్కొన్నారు. పులివెందులలోని రమణప్ప సత్రం(సత్రం బడి) పాఠశాల యందు రీజనల్ కన్వీనర్ జి.మల్లేశు అధ్యక్షతన నిర్వహించినవార్షికకౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న రఘు నాథరెడ్డి మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో తీవ్ర ఆందోళనతో, మానసిక వేదనతో బతుకులు వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేయకుండా చర్చల పేరుతో కాలయాపన చేసి,తీరా ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో సిపియస్‌ను రద్దు చేయడం చేతకాక ప్రత్యామ్నాయంగా జిపియస్ ను అమలు చేస్తామని చెప్పి,ఉద్యోగులను నిలువునా మోసం చేయడం తగదన్నారు. మనకంటే బడ్జెట్ తక్కువగా ఉన్న ఛత్తీస్గఢ్,రాజస్థాన్,పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలు సిపియస్ ను రద్దు చేసి,ఓపియస్ ను అమలు చేస్తుంటే, మన ప్రభుత్వం మాత్రం కాకి లెక్కలతో సాధ్యం కాదని చెప్పడం సమంజసంగా లేదన్నారు. ఓపియస్ తప్ప ఎటువంటి ప్రత్యామ్నా యాన్ని అంగీకరించేదిలేదన్నారు. కుటుంబ అవసరాలు, పెళ్లిల్లు, వైద్యఖర్చుల నిమిత్తమై ప్రతినెలా జీతాల నుండి మినహాయించి పొదుపు చేసుకున్న జడ్పిపియఫ్,ఎపిజియల్ఐ రుణాలు, ఫైనల్ పేమెంట్ల కోసం ధరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసి, పెళ్లిల్లను వాయిదా వేసుకోవడం,అప్పులు చేసి ఆర్థికంగానలిగిపోతున్నారన్నారు.బోధనకు అడ్డంకిగా మారిన బోధనేతర పనులను తప్పించండి మహాప్రభో అంటే ఐదేళ్లు,పదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికలు,జనగణన విధులనుండి తప్పించి,ప్రతి రోజూ నిర్వహిస్తున్న బోధనేతర పనులైన నాడు నేడు, మధ్యాహ్నభోజనం, టాయి లెట్లు,జెవికె తదితద వాటి నిర్వహణ,యాప్‌ల అప్ లోడింగ్ లాంటి బోధనేతర కార్యక్రమాల విషయం లో పట్టించుకోక పోవడం అన్యాయమన్నారు. పెండింగ్‌లో ఉన్న డి.ఎ ,పి.ఆర్.సి బకాయిలను చెల్లించాలని,సరెండర్ లీవ్ బిల్లులు,మెడికల్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.చివరకు నెలవారీ జీతాలు కూడా ఎపుడు పడతాయో అనే గందరగోళంలో సగటు వేతన జీవి కాలం గడుపుతున్నాడ న్నారు. జాతీయ విద్యావిధానం అమలు పేరుతో చేపట్టిన పాఠశాలల విలీన ప్రక్రియ కారణంగా ప్రభుత్వ విద్యారంగం తీవ్ర ప్రమాదంలో పడింద న్నారు. వెంటనే జి.వో నెంబరు 117ను రద్దు చేయాలన్నారు. సమస్యలపై సంఘాలు మాట్లాడితే విద్యాశాఖా మంత్రి గారు కాళ్లు పట్టుకునైనా పనులు చేయించు కోవాలి అని చెప్పడం నిరంకుశత్వ ధోరణికి నిదర్శనమన్నారు. నిర్వహణానిధులు విడుదల చేయకపోవడంతో పాఠశాలల నిర్వహణ మరింత భారంగా మారింద న్నారు.వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వ తీరు మార్చుకుని,పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. తదనంతరం జాతీయవిద్యాదినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలామ్ చిత్రపటానికి పూలమాలతోనివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.దాదాపీర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుశంకర్‌రెడ్డి,నాగేంద్ర, మండల విద్యాశాఖాధికారి రామానాయుడు,జిల్లా బాధ్యులు బండి సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,మునిబాబు, సీనియర్ నాయకులు శివరామిరెడ్డి, ప్రసాదరావు, మండల బాధ్యులు,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.




## మహమ్మద్ ఖాన్ కు లైఫ్ టైమ్ అఛీవ్ మెంట్ అవార్డు

- ప్రదానం చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జాతీయ విద్యా దినోత్సవం మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిఅంజద్ బాషా,శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానంల చేతుల మీదుగా మదనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన మహమ్మద్‌ఖాన్ లైఫ్ టైమ్ అఛీవ్మెంట్ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు రూ.25,000ల చెక్ తో పాటు ప్రశంసా పత్రం,జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని,మాతృభాషల అభివృద్ధి,ఉర్దూ భాషాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మహమ్మద్ ఖాన్ పేర్కొన్నారు.కాగా ఆయనకు అవార్డు రావడం పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలోతోటిఉద్యోగ,ఉపాధ్యాయులుమహమ్మద్ ఖాన్ ను అభినందించారు.

## బాలల దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత బాలల దినోత్సవ సందర్భంగా ముందస్తు ఆటల పోటీలను నిర్వహించారు. సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా ప్రావీణ్యంను సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. నవంబర్ 14 మన భారత ప్రధాని నెహ్రూ జన్మదిన సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి నవంబర్ 14వ తేదీన బహుమతులు అందిస్తామని తెలిపారు.

## డోర్ డెలివరీ చేసుకొని గిఫ్ట్ పొందండి

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా డోర్ డెలివరీ చేసుకొనిగిఫ్ట్‌పొందాలనిఆర్టీసీ డిఎం మల్లికార్జున రెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు డిపో కార్గో కౌంటర్ నందు డోర్ డెలివరీ చేసిన వారికి లక్కీ డ్రిప్పు ద్వారా గెలుపొందిన బాలాజీ అనే వ్యక్తికి కొత్తాస్ వారి సహకారంతో అందించిన గిఫ్ట్ నుశనివారండిపోమేనేజర్‌చేతులమీదుగాఅందించారు.ఈపథకంఇంకా రెండు శనివారాలుఅమలులోఉంటుందని,కావునప్రతి ఒక్కరు డోర్ డెలివరీ చేసుకొని వారి సమయం ఆదా చేసుకొని గిఫ్ట్ ను కూడా అందుకుంటారని తెలిపారు.



## బీజేపీ విధానాల పట్ల ఆకర్షితులవుతున్న ప్రజలు,యువత

- బిజెపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్ ఆధ్వర్యంలో గిరిజన మోర్చాకు చెందిన కె.ఈశ్వరయ్య,ఆర్.శ్రీనివాసులు,దిలీప్,మల్లికార్జున,మొహమ్మద్ బాషా మరియు పలువురు పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివద్ధి చెందడం పట్ల ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు. భారత దేశాన్ని అగ్ర దేశాల సరసన నిలిపిన ఘనత మోడీదేనన్నారు.దేశ ప్రజల కోసంఆయనప్రవేశపెట్టినపథకాలుచారిత్రాత్మకమైనవన్నారు.మదనపల్లె అసెంబ్లీ కన్వీనర్ పి.భగవాన్,జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏ.కృష్ణమూర్తి, ఎల్లంపల్లి ప్రశాంత్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వేణుగోపాల్, సీనియర్ నాయకులు బి.రవి కుమార్,జెకే వర్మ,ప్రేమ్ చంద్ పాల్గొన్నారు.

## రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాలో 22 మంది ఎంపిక



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక రాణీ తిరుమలదేవి డిగ్రీ కళాశాలలో హెట్రో ల్యాబ్స్ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాలో 48 మంది విద్యార్థిని, విద్యార్థులు హజరు కాగా, వారిలో 22 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. హెట్రో ల్యాబ్స్ హెచ్ ఆర్ గొల్లపల్లి సిమాన్, సమీర్ ఇంటర్వ్యూలు నిర్వహించగా ఈ ఇంటర్వ్యూలో డిగ్రీ, ఎంఎస్సీ, ఫార్మసీ పూర్తయిన 48 మంది పాల్గొనగా, 22మంది ఎంపికయ్యారని వివరించారు.కళాశాల నుండి13మందివిద్యార్థులు ఎంపికవ్వడం ఆనందకరమన్నారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులందరూ ఈనెల 15న జాయిన్ అవ్వాల్సి వుంటుదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తరుణేందుశేఖర్,ఎన్ఎస్ఎస్‌ప్రోగ్రాంఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి,అధ్యాపకులు,అధ్యాపకసిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టా మహేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

**మైదుకూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్"కుమారుడు, టీడీపీ యువ నాయకులు తెలుగుదేశం పార్టీ నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి, మా అన్నయ్య "పుట్టా మహేష్ కుమార్" పుట్టినరోజు సందర్భంగాజగద్గురు శ్రీవీరబ్రహ్మేంద్రస్వామివారిమఠంలోప్రత్యేక పూజలు నిర్వహించి, అదేవిధంగా రాబోయేఎన్నికల్లోనరసరావుపేట పార్లమెంటు ఎంపీగా విజయం చేకూరాలని, తెలుగుదేశంపార్టీకడప పార్లమెంటు విశ్వబ్రాహ్మణ సాధికారిక కమిటీ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటు విశ్వబ్రాహ్మణ కన్వీనర్ శ్రీ విశ్వనాధ్ ఆచార్యమైదుకూరు నియోజకవర్గవిశ్వబ్రాహ్మణకో-కన్వీనర్‌శ్రీఈశ్వర ఆచార్య టీడీపీ కమలాపురం నియోజకవర్గ కన్వీనర్ నరసింహ ఆచారి పాల్గొనడం జరిగింది.



## అభివృద్ధి అంతా ఒక్క పులివెందులకే నా

- ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లాలో పది నియోజకవర్గాలు ఉంటే అభివృద్ధి పనులు మాత్రం కేవలం సీఎం సొంత నియోజకవర్గం పులివెందులలోనే జరుగుతున్నాయి. ముఖ్యంగా మెడికల్ కాలేజీ, శిల్పారామాలు, హార్టికల్చర్ హబ్, పశు పరిశోధన శాల లాంటి అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కూడా కేవలం ఒక పులివెందుల మాత్రమే జరుగుతున్నాయి తప్ప రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్క దమ్మిడి రూపాయి కూడా కేటాయించడం లేదు, కనీసం తను పుట్టిన జమ్మలమడుగు నియోజకవర్గానికి అభివృద్ధి పనులకు ఎన్ని నిధులు కేటాయించారో శ్వేతపత్రం విడుదల చేయాలని బిజెపి యస్సీ మో ర్చా నాయ కులు మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు శనివారం.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలోని 10 నియోజకవర్గాలకు సమానంగా అభివృద్ధి పనులు కేటాయించాలి అదేవిధంగా కాంట్రాక్టర్లు చేసిన పనులకు వెంటనే బిల్లు చెల్లించాలని అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాక దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు ఒక రూపాయి కాంట్రాక్టర్ల అకౌంట్లో డబ్బులు పడలేదని తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆత్మహత్య చేసుకుంటున్నారని తక్షణమే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించి కాంట్రాక్టర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దులయ్య, బాల స్వామీ, నాగ రాజు, భాస్కర్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు

# వెల్లివిరిసిన ప్రజాభిమానం

తుమ్మలూరులో సాయినాథ్ శర్మకు ఘన స్వాగతం..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజక వర్గ ప్రజా సేవకుడు నిరుపేదల ఆపద్భాంధవుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ కు పెండ్లిమర్రి మండలం తుమ్మలూరు గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నియోజక వర్గ రాజకీయాలలో ప్రజాభిమానంలో దూసుకు పోతున్న సాయినాథ్ శర్మ కు ప్రజా సేవకుడు గా నిరుపేదల పెన్నిధి గా ప్రజాభిమానం నియోజకవర్గ వ్యాప్తంగా వెల్లివిరుస్తోంది. తుమ్మలూరు గ్రామంలో ప్రజలు స్వచ్చంద్ధంగా సాయినాథ్ శర్మ ను గ్రామానికి శనివారం సాయంత్రం ఆహ్వానించారు. సాయినాథ్ శర్మ గ్రామానికి రాగానే గ్రామస్థులు జేజేలు కొడుతూ బాణాసంచ పేల్చుతూ పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ సాయినాథ్ శర్మ చేస్తున్న నిస్వార్థ ప్రజా సేవ వల్ల తాము ఆయన అభిమానులుగా మారామన్నారు. ప్రజలకు అందుబాటు లో ఉండి ప్రజా సేవకు అంకిత భావంతో పనిచేస్తున్న సాయినాథ్ శర్మ వెంట తాము నడుస్తున్నా మన్నారు. ఈ మేరకు సాయినాథ్ శర్మ గ్రామస్థులతో మాట్లాడుతూ తన పట్ల నిస్వార్థ అభిమానం చూపుతున్న తుమ్మలూరు ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. తన దృష్టికి తీసుకు వచ్చే సమస్యను పరిష్కరించడానికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా ప్రజలు ఎంతో అభిమానంతో తన వద్దకు వస్తుండడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రజాభిమా నాన్ని సద్వినియోగం చేసి ప్రజలకు అందు బాటులో ఉండి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో సాయినాథ్ శర్మ అభిమానులు మాజీ సర్పంచ్ ఉత్తయ్య కుమారుడు ఉత్తయ్య హరి వెంకట సుబ్బయ్య , గుండిపల్లె ముత్తయ్య , గంగు లయ్య ,శివ, వెంకట్ రత్నం, కుండం గారి గంగులయ్య, గంగయ్య పెండ్లిమర్రి మండల సాయినాథ్ శర్మఅభిమాన నాయకులు సిద్ధారెడ్డి, మైసూర్, కాటిగల పవన్ కుమార్, ఎల్ వి రామముని రెడ్డి,బీసినాయకుడుపుల్లయ్య ,ఓబన్న మండల ఎస్ సి నాయకులు తదితరులు భారి సంఖ్య లోపాల్గొన్నారు. ఆయనతోపాటు జనార్దన్ రెడ్డి , వెంకటేష్, దివాకర్, లక్ష్మీ రెడ్డి,భార్గవ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శివారెడ్డి , పాల్గొన్నారు..


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్

ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522




కడప మేజర్ న్యూస్ : కడప నగరంలోని 36వ డివిజన్ లో శ్రీనివాస హోల్ ఏరియా భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచిన కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఆర్.మాధవి రెడ్డి జమీల్ ,ఫరూఖ్,అఖిల్,జిలానీ బాషా , జహంగీర్,ఇమ్రాన్ జనార్ధన్,శివ రెడ్డి ,సుబ్బారాయుడు,మన్సూర్,బుఖారి, వర ప్రసాద్

# శివాలయంలో మాసశివరాత్రి సందర్భంగా పూజలు, హోమాలు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణ నడిబొడ్డున వున్న ఆగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం మాసశివరాత్రి సందర్భంగా పూజలు, హోమాలు ఈఓ, అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామ్ రెడ్డి, పాలక మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. మాసశివరాత్రి మహా పర్వదినం సందర్భంగా తెల్లవారుజామున నుండి స్వామివారికిరుద్ర అభిషేకాలు,అమ్మవారికికుంకుమార్చనలు,గణపతి న వ గ్రహరుద్రహోమములు అర్చక స్వాములచేచాలాఘనంగా నిర్వహించారు.


సూర్య

## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


# ఎంపీజే ఆధ్వర్యంలో ఘనంగా విద్యా దినోత్సవం

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీనివాస నగర్ లోని రేడియన్స్ స్కూల్ నందు శనివారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సంద`ర్భంగా విద్యా దినోత్సవం నిర్వహించారు. స్కూలులో 50 మంది విద్యార్థులకు మౌలానా అబుల్ కలాం చరిత్ర గురించి వ్రాత పోటీలు నిర్వహించి పోటీల్లో ముగ్గురు విద్యార్థులు విజేతలుగా నిలిచారు మొదటి బహుమతిగా 500, రెండో బహుమతిగా 300, మూడవ బహుమతిగా 200 రూపాయల నగదుతో పాటు ఎంపీజే మెమెంటో ను మరియు 50 మంది విద్యార్థులకు పెన్నులను, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిజిఆర్ జువెలర్స్ అధినేత దాదా ఖలందర్ చేతులమీదుగా అందించడం జరిగింది. అనంతరం ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి సలీం మాట్లాడుతూఅబుల్‌కలాం ఆజాద్ ను ఆదర్శంగా తీసుకుని నేటి విద్యార్థులే రేపటి విద్యావంతులు అయి మరో అబుల్ కలాం, అబ్దుల్ కలాం లు కావాలి ప్రపంచంలోనే భారతదేశాన్ని నెంబర్ వన్ విద్యావంతుల దేశంగాను దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ విద్యావంతుల రాష్ట్రంగానూ చేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించారని తల్లిఆలియా, తండ్రి మౌలానా ఖైరుద్దీన్, ఆజాద్ అసలు పేరు అబుల్ కలాం మొహిద్దీన్ ఖైరుద్దీన్ అని, చిన్ననాటనే అరబిక్, పర్షియన్, టర్కిష్, ఉర్దూ భాషలలో ఆజాద్ మంచి పాండిత్యం సంపాదిం చారు. ఆయన తన 12వ ఏట 'న్యైరంగ్-ఎ-ఆలం' పత్రికను వెలువరించారని వివరించారు. ప్రస్తుతం అగ్రగామిగా వెలుగొందుతున్న అకడమిక్-సాంకేతిక విద్యా సంస్థలకుమౌలానా ఆజాద్ పునా దులు వేశారు అన్నారు. రేడియన్స్‌స్కూల్‌డైరెక్టర్ ఎన్ఎస్ మొహిద్దిన్, ఎంపీజే పట్టణఅధ్యక్షులుహుస్సేన్‌బాషాకార్యదర్శి అస్లం, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు రవి,రఫీ పాల్గొన్నారు.









# అజ్ఞాన చీకట్లను పారద్రోలి మనిషి జీవితంలో వెలుగులు నింపే దీపావళి

## మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ,మేజర్‌న్యూస్:** అజ్ఞాన చీకట్లను పారద్రోలి మనిషి జీవితంలో వెలుగులు నింపే దీపావళి పండుగ నాడు మీ అందరకి శుభం చేకూర్చాలనిఆమహాలక్ష్మిని ప్రార్ధిస్తున్నాని, రాయ చోటి నియోజకవర్గం ప్రజలకు, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు,బంధువులకు,అభిమానులకు, మీడియా మిత్రులకు టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు, రాయచోటి నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులుసుగవాసిప్రసాద్‌బాబుదీపావళి శుభాకాంక్షలు తెలియ జేశారు. శనివారంఆయనకార్యాలయంలోమీడియాతో మాట్లాడుతూ చెడుపై మంచి సాధించినవిజయంగా,చీకటినిపారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటా ఆనందాల సిరులు కురిపించాలని అభిలషించారు, ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని ప్రసాద్ బాబు ఆకాంక్షించారు.

# శివాలయంలో మాసశివరాత్రి సందర్భంగా పూజలు, హెూమాలు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణ నడిబొడ్డున వున్న ఆగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం మాసశివరాత్రి సందర్భంగా పూజలు, హెూమాలు ఈఓ, అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామ్ రెడ్డి, పాలక మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. మాసశివరాత్రి మహా పర్వదినం సందర్భంగా తెల్లవారుజామున నుండి స్వామివారికిరుద్రఅభిషేకాలు,అమ్మవారికికుంకుమార్చనలు,గణపతి న వ గ్రహరుద్రహెూమములుఅర్చకస్వాములచేచాలాఘనంగా నిర్వహించారు.

# అన్నదానం మహా పుణ్యకార్యం..!

– ఘనంగా పుట్టా మహేష్ పుట్టినరోజు

– చికెన్ బిర్యానీ పంపిణీ –టీడీపీ యువ నేత బోరెడ్డి వెంకట రెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చేర్మెన్ పుట్టా సుధాకర్ యాదవ్ కుమారుడు టిడిపి యువ నాయకులు పుట్టా మహేష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా.దువ్వూరు మండలం గడిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బోరెడ్డి వెంకటరెడ్డి (చిన్న)ఆధ్వర్యంలో శ్రీ వినాయక ఫౌండేషన్ టీం ద్వారామైదుకూరు పట్టణంలోని ఆకలి తో అల్లాడే గుడిసెల్లోని వంద మందికి పైగా నిరుపేదలకు చికెన్ దమ్ బిర్యాని ప్యాకెట్లు అందించారు. శనివారంపుట్టా మహేష్ కుమార్ పుట్టిన రోజుసందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభ్కాంక్షలు తెలిపారు.నిరుపేదలకువంద మందికి పైగా పేదలకు ఆకలి తీరుస్తున్న బొరెడ్డి వెంకట రెడ్డికి దన్యవాదాలు అని శ్రీ వినాయక ఫౌండేషన్ చైర్మన్ దీటి గోపాలకృష్ణయ్య తెలిపారు. పేదలకు అన్నదానం చేయడం మహా పుణ్యకార్యం అని ఆయన పేర్కొన్నారు.



చిన్నారులకు కేక్ తినిపిస్తున్న బోరెడ్డి చిన్న

# తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం

## – అధికార వైకాపా వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దాం – టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షు చమ్మర్తి జగన్మోహన్ రాజు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాల పేరిట జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను నిలువు దోపిడీ చేస్తోందని,రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు.శుక్రవారం మదనపల్లి పట్టణంలోని టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు పార్టీ అనుబంధ విభాగాల నాయకులతో సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా వచ్చే శాసనసభ ఎన్నికలకు ఏవిధంగా సిద్ధం కావాలనే అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.అదేవిధంగా తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టీడీపీ రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్, టిడిపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు,తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధు బాబులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆరు నెలలు ఎంతో కీలకమన్నారు.అధికార వైఎస్ఆర్సిపి నాయకులు మరోసారి అడ్డదారిలో అధికారం చేపట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని, ముఖ్యంగా ఓటర్ జాబితాలో వేల సంఖ్యలో బోగస్ ఓట్లు సృష్టించి,టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ముందుగా ప్రతి పోలింగ్ బూత్ లో మినిట్స్ పుస్తకం ఉంటుందని,దానిని పరిశీలించే కార్యక్రమాన్ని చేపడతామన్నారు.అదేవిధంగా టిడిపి – జనసేన పార్టీలు కలిసి ప్రభుత్వ దోపిడీపై పోరాటం కొనసాగిస్తామన్నారు.అనంతరం తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ ప్రస్తుతం వైకాపా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర తుస్సుమందని ఎద్దేవా చేశారు.పేరుకు మాత్రమే 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్లు,డైరెక్టర్లకు కుర్చీలు కూడా లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేన న్నారు. ప్రజలు ఇప్పటికే వైకాపాన్ని ఇంటికి పంపించేందుకు నిర్ణయించుకున్నారన్నారు. అనంతరం పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎదురొడ్డి నిలబడాలని,ఈ ఆరు నెలల కాలంలో టిడిపి అన్ని అనుబంధ విభాగాలు కలిసికట్టుగా పనిచేసి అఖండ విజయాన్ని కట్టబెట్టాలని,తద్వారా చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు.చివరగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏపీ ని సర్వనాశనం చేశారని,సహజ వనరులను నిలువ దోపిడీ చేస్తున్నారన్నారు.చట్టాలను చుట్టాలుగా చేసుకుని ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో వైకాపా పతనం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రెడ్డి,చేనేత నాయకులు మోడెం నాగరాజు, తుమ్మగింజల వెంకటేష్,ప్రభాకర్,మోహన్ రెడ్డి,బాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికారతపై మాట్లాడే అర్హత వైకాపాకు లేదు

## – టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** సామాజిక సాధికారతపై మాట్లాడే అర్హత అధికార వైకాపాకు లేదని టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ఆరోపించారు. శనివారం కురబలకోట మండలం,అంగళ్లులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సిపీ నాయకులు తంబళ్లపల్లి నియోజకవర్గం,ములకలచెరువులో సామాజిక సాధికార బస్సు యాత్ర,బహిరంగ సభ ఎందుకు నిర్వహించారో అర్థం కావడం లేదన్నారు.అసలు సామాజిక సాధికారత అంటే వైసిపి మంత్రులకు అర్థం తెలుసా అని ప్రశ్నించారు.ఇకపోతే అదే సభలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఆయన ఖండించారు. సామాజిక సాధికార యాత్రను అడ్డుకుంటే తొక్కుకుంటూ వెళ్తామని చెప్పడం మాజీ మంత్రికి తగదని తెలిపారు.వైకాపా ప్రభుత్వం బీసీలకు ఏం చేసిందో ఆయన సమా ధానం చెప్పాలన్నారు.పేరుకు మాత్రం 56 కార్పొరే షన్లు ఏర్పాటు చేసి కార్పొరేషన్ చైర్మన్లు,డైరెక్టర్లకు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దేనన్నారు.కార్పొరేషన్ల ద్వారా బీసీలకు ఒరిగిందేమీ లేదని,కనీసం ఏ ఒక్కరికీ రుణాలు అందలేదన్నారు. సామాజిక సాధికారతకు పెద్దపీట వేసిన ఘనత చంద్రబాబు నాయుడుదేనన్నారు.2014,2019 ఎన్నికల్లో తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి టికెట్ ను బీసీలకు కేటాయించడమే ఇందుకు నిదర్శనమన్నారు.బీసీలపై అంత ప్రేమ ఉంటే వచ్చే ఎన్నికల్లో వైకాపా బీసీ అభ్యర్థికి సీటు కేటాయించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని సవాల్ విసిరారు.ఇక తంబళ్లపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో చంద్రబాబు నాయుడుది ప్రత్యేక ముద్ర వేశారన్నారు.మౌలిక సదుపాయాలు కల్పన కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని,దీంతో అధికార పార్టీ మంత్రులు, నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రస్టేషన్లో ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శిం చారు.ఇప్పటికైనా వైకాపా నాయకులు వాస్తవాలు గ్రహించి మాట్లాడితే మంచిదని హితవు పలికారు.వైకాపా ఎన్ని అడ్డదారులు తొక్కినా వచ్చే శాసనసభ ఎన్నికల్లో సైకిల్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోహన్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి,అలం వల్లి తదితరులు పాల్గొన్నారు.

# టపాసుల విక్రయ కేంద్రాలు పై చర్యలు తీసుకోవాలి : డివైఎఫ్ఐ డిమాండ్

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** శ్రీ పట్టణంలో స్థానిక బాలికల జూనియర్ కాలేజి ఎదురుగా విక్రయిస్తున్న తపాసుల కేంద్రాల పై చర్యలు తీసుకోవాలన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల. శివకుమార్ తెలిపారు.ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు పిల్లల కోసం టపాసులు కొందామని విక్రయ కేంద్రాలు వస్తె ధరలు ఆకాశాన్ని అంటే విధంగా మాండీపోతున్నాయి అన్నారు.ఈ సంవ త్సరం ధరలు విపరీతంగా పెంచారు అన్నారు. అంతే కాకుండా నాసిరకం టపాసులు అమ్ముతు న్నారు అన్నారు.అధిక ధరలు పెట్టి టపాసులు కొంటే అవి సరిగ్గా మండటం గాని,పేలడం కానీ చేయడం లేదు అన్నారు.టపాసులు తుస్సుమంటు న్నాయి అన్నారు. వాణిజ్య కేంద్రాల అధికారులు తక్షణమే కడప లో మాదిరిగా జమ్మలమడుగు పట్టణంలో కూడా దాడులు నిర్వహించాలి అన్నారు.అధికారులు చూసి చుడాట్టు గా వుంటారని వారు ధైర్యంగా వున్నారని అన్నారు.మా పై ఎవ్వరూ చర్యలు చేపట్టరు అన్న ధీమాతో ఉన్నారు అన్నారు.కావున అధిక ధరలు విక్రయిస్తున్న టపాసు కేంద్రాల పై అధికారులు దాడులు నిర్వహించి చర్య లు చేపట్టాలని కోరుతు న్నాము అన్నారు. టపాసుల విక్రయ కేంద్రాలు పై చర్యలు తీసుకోవాలి. డివైఎఫ్ఐ డిమాండ్పట్టణంలో స్థానిక బాలికల జూనియర్ కాలేజి ఎదురుగా విక్రయిస్తున్న తపాసుల కేంద్రాల పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐజిల్లా కార్యదర్శి వీరనాల. శివకుమార్ ప్రకటనలో తెలిపారుఈ సందర్భంగా శివ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు పిల్లల కోసం టపాసులు కొందామని విక్రయ కేంద్రాలు వస్తె ధరలు ఆకాశాన్ని అంటే విధంగా మాండీపో తున్నా యి అన్నారు.ఈ సంవత్సరం ధరలు విపరీతంగా పెంచారు అన్నారు. అంతే కాకుండా నాసిరకం టపాసులు అమ్ముతు న్నారు అన్నారు.అధిక ధరలు పెట్టి టపాసులు కొంటే అవి సరిగ్గా మండటం గాని,పేలడం కానీ చేయడం లేదు అన్నారు. టపాసులు తుస్సుమంటు న్నాయి అన్నారు.వాణిజ్య కేంద్రాల అధికారులు



తక్షణమే కడప లో మాదిరిగా జమ్మలమడుగు పట్టణంలో కూడా దాడులు నిర్వహించాలి అన్నారు. అధికారులు చూసి చుడాట్టు గా వుంటారని వారు ధైర్యంగా వున్నారని అన్నారు.మా పై ఎవ్వరూ చర్యలు చేపట్టరు అన్న ధీమాతో ఉన్నారు అన్నారు. కావున అధిక ధరలు విక్రయిస్తున్న టపాసు కేంద్రాల పై అధికారులు దాడులు నిర్వహించి చర్యలు చేపట్టాలని కోరుతున్నాము అన్నారు.

# జనసేన పార్టీ కార్యకర్తలే నా కుటుంబ సభ్యులు



## రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు ఇంచార్జ్ సయ్యద్ ముకరం చాన్

**పుల్లంపేట మేజర్ న్యూస్:** జనసేన పార్టీ ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యుడిని పవన్ కళ్యాణ్ అన్నాడని రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ముకరం చాన్ అన్నారు .ఆయన శనివారం పుల్లంపేట మండలంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా రథసారథి సుంకర శ్రీనివాస్ అధ్యక్షతన కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ నాయకుడు చేయని విధంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తల భద్రతను దృష్టిలో పెట్టుకుని వారికి కేవలం 500 రూపాయలుతో ఏదైనా ప్రమాదంలో గాయపడితే ఆసుపత్రి ఖర్చులను 50 వేల రూపాయలు ,ఇంకా ప్రమాదాలు ఇంకా గతంలో ప్రమాదంలో చనిపోతే ఆ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం ఐదు లక్షల రూపాయలు వారికి మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు .పార్టీ సభ్యత్వం సుమారు 7 లక్షల మందికి నమోదు చేయడం జరుగుతుందన్నారు జెండా ఎజెండా పవన్ కళ్యాణ్ అని అంటూ ఏ నాయకుడుఖర్చు పెట్టిన విధంగా సుమారు కౌలు రైతులకు ,భవన నిర్మాణ కార్మికులకు ,కరోనా బాధితులకు సుమారు 100 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన ఘనత పవన్ కళ్యాణ్ దేని అన్నారు అంతే కాకుండా కరోనా సమయంలో కరోనా బాధితుల కోసం తన సొంత ఖర్చుతో 400 ఆక్సిజన్ సిలిండర్లు ఏర్పాటు చేశారని ఆయన అన్నారు .పుల్లంపేట మండలంలో వెయ్యి మంది సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు జనసేన పార్టీ రథసారథి సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూకి నీతి నిజాయితీ విశ్వసనీత గల నాయకుడు పవన్ కళ్యాణ్ అని అవినీతి అసమర్థత అరాచకం చేతగాని దద్దమ్మ ప్రభుత్వాన్ని గద్దె గద్దింపడానికి జనసైనికులు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం లిక్కర్ లిక్కర్ ద్వారా 30 వేల కోట్లు అవినీతిగా సంపా దించిం దని ఆయన విమర్శించారు .కడప అన్న మయ్య ఉమ్మడి జిల్లాల్లో రెండు సీట్లు తప్పకుండా గెలుస్తామని ఆయన అన్నారు .వైసిపి పార్టీ ఆరిపోయే దీపం అని ఆరిపోయే దీపమని లక్షల కోట్లు ఎలా సంపాదించారో ఆ నాయకులు తెలపాలన్నారు. కార్యకర్తలకు ఎప్పటికి తాను అండగా ఉంటానని అన్నారు. పుల్లంపేట మండల జనసేన పార్టీ సమన్వయకర్త సింగమల రామ్మూర్తి మాట్లాడుతూ జనసేన పార్టీ సైనికులు విజయమే లక్ష్యంగా పెట్టుకుని ప్రతి ఒక్కరూ సభ్యత్వాన్ని నమోదు చేసుకుని సభ్యత్వం నమోదు చేసుకున్న ద్వారా వాళ్లకు వారి కుటుంబానికి పూర్తిగా భద్రత ఏర్పడు తుందన్నారు. పుల్లంపేట మండల జనసేన పార్టీ మండల నాయకులు వర్ధన్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కిట్లు కోసం ప్రతి కార్యకర్త దగ్గర కేవలం 500 రూపాయలు మాత్రమే వసూలు చేయడం జరుగుతుందని అయితే అధినాయకుడు పవన్ కళ్యాణ్ దీనిమీద ఎంతో అదనంగా ఖర్చు పెడుతున్నాడు అన్నారు కాబట్టి ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు పార్టీ ఇంచార్జ్ వెంకట సుబ్బయ్య,వార్డు మెంబరు యనమల నీలమ్మ, పుల్లంపేట బిజెపి మండల అధ్యక్షుడు యనమల సుబ్బయ్య ,జిల్లా కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షులు కంబాల శ్రీనివాసులు ,మండల నాయకులు కంబాల సురేష్ ,కుప్పాల మల్లికార్జున ,కొండేటి చంగయ్య, కొండేటివెంకట రాయలు , పార్టీ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు

# దీపావళితో జగనాసర రాజకీయం సమాప్తం

### టిడిపి నేత గంటా నరహరి

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన కొనసాగుతుందని, దీపావళికి నరకాసురుడు పీడ ఏ విధంగా అంతమైందో, జగనాసురుడి పీడ ఈ రాష్ట్రానికి అంతం అవ్వాలని టిడిపి నేత గంటా నరహరి పేర్కొన్నారు. జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పై ఉన్న కేసులన్నీ పోవాలని, వచ్చే దీపావళికి బాబు ముఖ్యమంత్రి కావాలని, రాష్ట్ర ప్రజలు ఆనంద ఉత్సవాల మధ్య దీపావళి నిర్వహించుకోవాలన్నారు. వైసీపీకి ప్రజావ్యతిరేకత ఉందని రానున్నది టిడిపి అని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో దీపావళి జరుపుకోవాలని ఆయన కోరారు.



# ప్రమాదపు అంచున మైదుకూరు ఆర్టిసి బస్టాండ్ సర్కిల్ : ఏవి.రమణ రైతు నాయకులు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి నూతన అవుట్ గోయింగ్ ,ఇన్కమింగ్ విధానాల వల్ల కడప రోడ్లో ప్రయాణించే ప్రజలు నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ అన్నారు. ఆర్టీసీ అధికారులు నూతనంగా కొనసాగిస్తున్న అవుట్ గోయింగ్, ఇన్కమింగ్ విధానాలను రద్దుచేసి డిపో పుట్టినప్పటినుంచి మైదుకూరులో కొనసాగుతున్న అవుట్ గోయింగ్ ,ఇన్కమింగ్ విధానాలు కొనసాగిం చాలని మైదుకూరు ఆర్టిసి డి ఎంకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రమణ మాట్లా డుతూ నూతన ఆర్టీసీ విధానాల వల్ల మైదుకూరు



డిపో నుండి పట్టణంలోని ప్రధాన రోడ్డు కడప రోడ్డు మీదికి ఎక్కే సమయంలో ఆర్టిసి డ్రైవర్లకు ప్రధాన రోడ్ లో ప్రయాణించే వాహనాలు కనపడటం లేదు బస్సు రోడ్డు మీదకు రావాలంటే డిపో ప్రధాన రోడ్డుకు డౌన్ ఉండడం వల్ల స్పీడు తో రావలసిన పరిస్థితి ఉంది. దీనివల్ల ప్రధాన రోడ్డు మీదపో యేవాహనదారులనుఏసమయంలో డికొంట యో తెలియని పరిస్థితి ఉంది. కావున వెంటనే నూతన విధానాలను తొలగించి డిపో పుట్టినప్పటి నుంచి కొనసాగించే అవుట్ గోయింగ్ ఇన్కమింగ్ విధానా లను అమలు చేయాలని లేకుంటే జరగ బోయే ప్రమాదాలకు ఆర్టీసీ అధికారులు బాధ్యత వహించ వలసి ఉంటుందని రైతు సేవా సమితి తెలియ జేస్తున్నది.ఈ వినతి పత్ర కార్యక్ర మంలో ఏవి. రమణతోపాటు రైతు నాయకులు మాలకొండ రెడ్డి, ఎస్ బి, శేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం. వెంకట రమణ, గంజికుంట ఓబులేసు పాల్గొన్నారు

# 130 కోట్ల నిధులలో ఎస్టీలు లేరా అర్హత లేదా మున్సిపల్ కమిషనర్ సమాధానం చెప్పాలి

**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** 130 కోట్ల నిధులకు ఎస్టీలు దూరం పన్నులు కట్టించుకుంటారు పనులకు దూరం చేస్తారు.పేదల కాలనీలకి ఒక పరిపాలన పెద్దల కాలనీలకు మరో పరిపాలన అంటూ ఎస్టి కాలనీలను విస్మరిస్తూ వివక్ష చూపిస్తున్న మున్సిపల్ కమిషనర్ బద్వేల్ పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పర్యటనలో భాగంగా ఎస్టీ కాలనీని పరిశీలించడం జరిగింది బద్వేల్ పట్టణం పుట్టకముందు పుట్టిన ఎస్టీ కాలనీకి ఇంతవరకు సిసి రోడ్డు గానీ డ్రైనేజీ కానీ వేయలేదని అక్కడ ఉన్న ఎస్టీలు సిపిఐ బృందానికి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పేద్దుల్లపల్లి బాలు జిల్లా సమితి సభ్యులు పదిగే వెంకటరమన మాట్లాడుతూ130 కోట్ల నిధులు తెచ్చి బద్వేలు సుందరీకరణ చేసినామని చెప్పుకోవడానికే బాగుంటుందని వీధులలో పర్యటిస్తే ప్రజా సమస్యలు తెలుస్తాయని ఈరోజుటికీ ఎస్టీలు మురుకులో నివాసం ఉన్నప్పటికీ అధికారులకు కనబడడం లేదా కనిపించినా కల్లుండి కళ్ళు లేని కబోదుల వ్యవహారిం చడం సరైనది కాదని పన్నులు కట్టించుకుం టున్న టువంటి దానిపైన ఉన్న శ్రద్ధ పేద



ప్రజలకుసౌకర్యాలుకల్పించడంలో అధికారులు వివక్ష చూపుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని. కాలనీల చుట్టూ మురికి నీరు చేరి రోగాల బారిన పడే స్థితి ఏర్పడిందని ఈ డ్రైనేజీ వ్యవస్థ మున్సిపల్ కమి షనర్‌కి కనపడలేదా కనపడిన పట్టి పట్టనట్టు వ్యవ హరించడం కమిషనర్ గారి వివక్షకు నిదర్శ నమని వారన్నారురోజు వార్డులలో పర్యటిస్తున్నాను మధ్యలో మున్సిపాలిటీచాలాబాగాఉందని చెప్పి చెప్పుకుంటున్న కమిషనర్‌కి ఎస్టి కాలనీలో ఉన్నటువంటి మురికి కాలువలు వేయని సిసి రోడ్లు ఆయనకు కనపడలేదా అని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ గారు ఎస్టి కాలనీల పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి కాలనీలలో శుభ్రతకు అభివృద్ధికి చర్యలు చేపట్టాలనిలేనిపక్షంలోపెద్దఎత్తునఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కాలనీలో పట్టణ కార్యవర్గ సభ్యులు నాగ సుబ్బయ్య సుబ్బారెడ్డిడిహెచ్పిఎస్ఎస్టినాయకులు సుబ్బరాయుడు చిన్నపి సుబ్బయ్య కాలనీవాసులు పాల్గొన్నారు...

# ఏపీటీఎఫ్ కార్యాలయంలో జాతీయ విద్యా దినోత్సవం

### భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవ వేడుకలు




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని ఏపీటీఎఫ్ రీజినల్ కార్యాలయంలోజిల్లాఅధ్యక్షులు భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినోత్సవం ఘనంగా ఉపాధ్యాయుల సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి శ్రీనివాస రెడ్డి మాట్లా డుతూ ఆజాద్ గొప్ప రాజకీయ వేత్త, భారతీయ విద్యా వ్యవస్థ నిర్మాత, ఉద్యమనేత, విద్యా ప్రమానాలనిర్వహణ, జాతీయసమైక్యత, సోదర భావం, మతసామ రస్యం కోసం పోరాడిన కవి, పాత్రికేయులు అని చెప్పడముజరిగింది. ఉపాధ్యాయులురామభూపాలరెడ్డి,అన్వర్, సుబ్బయ్య, సత్తార్ బాలజోజి సురేంద్ర నాథ్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, శేషారెడ్డి, నరసిం హారెడ్డి, గురుప్రసాద్ బాల ఓబయ్య మరియు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి యువ నాయకులు పుట్ట మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు



**మైదుకూరు మేజర్ న్యూస్ :** సర్పంచ్ గుత్తి మల్లేశ్వరి భర్త నారాయణ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో 500 మంది పేదలకు అన్నదానం 200మందికి చీరల పంపిణీమైదుకూరు టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ గారి తనయుడు పుట్ట మహేష్ కుమార్ యాదవ్ గారి పుట్టినరోజు సందర్భంగా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకటసుబ్బయ్య చెంచు కాలనీలో మహిళలకు చీరలు కాలనీ వాసులకు రుచకరమైన భోజనం గుత్తి వీర నారాయణ యాదవ్ ధర్మపత్ని,సర్పంచ్ మల్లేశ్వరి మరియు కొండపల్లి శేషగిరి ఏర్పాటు చేయడమైనది.

# నాపై దుష్ప్రచారం చేయడం తగదు

### – రుద్రవరం రాము



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలో దుద్దేటి పల్లె వెంకట సుబ్బయ్య ఆచారి శు క్రవారం ధర్మ యుద్ధం వాస్తవాలు తెలియకుండా తనపై దుష్ప్రచారం చేస్తూ సమాజంలో మా విలువలు దిగజారుస్తున్నారని రంగసముద్రం పంచాయతీకి చెందిన రుద్రవరం రాము విలేకరుల సమావేశంలో తెలిపాడు.రంగసముద్రం పంచాయతీ రెవిన్యూ పొలం 1090 సర్వే నెంబర్ లో 11.76 సెంట్లు భూమి కలదు మాదిగ గోపాలుడు, పకీర్ గాండ్ల చిన్నవాడు, బుడ్డవాని చిన్నవాడు పేర్ల మీద ఈ భూమి కలదు.పకీరు గాండ్ల చిన్నవాడు వారసుల వద్ద నేను ఈ భూమిని కొనుగోలు చేశానని రాము తెలిపాడు.కానీ దుద్దేటి పల్లె వెంకటసుబ్బయ్య ఆచారికి భూమిని అమ్మిన వ్యక్తి పీర్ల షాజహాన్, పీర్ల షాజహాన్ కు ఈ భూమిని అమ్మిన వ్యక్తి పొట్టిపోగు లాజరస్ కానీ ఈ స్థలానికి పొట్టి పోగు లాజరస్ కు ఎలాంటి సంబంధం లేదు, హక్కు లేదని, నా వద్ద ఈ భూమికి సంబంధించిన అన్ని రకాల పత్రాలు ఉన్నాయని రాము తెలిపాడు .ఇదే విషయాన్ని ఆర్డీవో తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లానని ,ఇంతలో వెంకట సుబ్బయ్య చారి ధర్మ యుద్ధం అనే పేరుతో అధర్మం చేస్తున్నారని రాము తెలిపారు.



# ఈ తరం యువతకు ఆదర్శనీయం..

## మౌలానా అబుల్ కలాం - జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు

**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** కడప, స్వాతంత్ర సమరయోధులు , భారత తొలి విద్యాశాఖ మంత్రి 'మౌలానా అబుల్ కలాం ఆజాద్' అసమాన విద్యావేత్తతో పాటు గొప్ప పరిపాలకుడని, ఈ తరం యువతకు ఆదర్శనీయుడని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. శనివారం కలెక్టరెట్ లోని స్పందన హాలులో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ముఖ్య అతిధిగా హాజరవ్వగా.. ఆయనతో పాటు.. అసిస్టెంట్ కలెక్టర్ భరత్వాజ్ , డిఆర్వో గంగాధర్ గౌడ్, రాష్ట్ర మైనార్టీ కమిషన్ మెంబర్ హిదయతుల్లా లు పాల్గొన్నారు. ఈ జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... స్వాతంత్ర సంగ్రామంలో గాంధీ, నెహ్రూలతో చురుగ్గా మౌలానా అబుల్ కలాం పాల్గొన్నారని తెలిపారు. అరబిక్, పర్షియన్, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో ఆయన నిష్ణానితులని పేర్కొన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్,అఖిల భారత విద్యా కౌన్సిల్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఢిల్లీ యూనివర్సిటీలను అబుల్ కలాం ఆజాద్ స్థాపించడం జరిగిందని గుర్తుచేసారు. భారత విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు చేపట్టినందుకు గాను స్వాతంత్ర భారత దేశంలో మొట్టమొదటి కేంద్ర విద్యాశాఖ మంత్రిగా నియమితులైనారు అన్నారు. అదేవిధంగా వీరి జయంతిని "జాతీయ విద్యా దినోత్సవం" గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని అన్నారు.1992లో దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న ను కూడా ప్రకటించారని ఇంతటి మహెూన్నత వ్యక్తి యొక్క అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరు నడుచుకోవాలని పిలుపునిచ్చారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకో వాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను మంచి ఆశయాలతో పెంచాలన్నారు.పిల్లలే రేపటి తరం భవిష్యత్తని.. అందరూ బాగా చదువుకోవాలని, గొప్పవారు కావాలని ఆకాంక్షించారు. మైనార్టీ సంక్షేమం కింద జిల్లాలో 2020-21సం.రానికి గాను 9157 మంది పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల తల్లుల అకౌంట్లో రూ 15.4 కోట్లు, జగనన్న విద్యాధీన పథకం ద్వారా 10561 మంది విద్యార్థుల తల్లుల అకౌంట్లో రూ 15 కోట్లు జమ చేయడమైందని తెలిపారు. 2022-23 సంవత్సరం గాను జగనన్న విద్యాదీవెన ద్వారా జిల్లాలోని 6205 మంది పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు రూ 3.35 కోట్లు విద్యార్థుల తల్లి అకౌంట్ల లో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా జిల్లాలోని ఒక విద్యార్థికి యూకే నందు యం.యస్సీ ఇంజనీరింగ్ చదువు కొనుటకు రూ 14 లక్షలు విద్యార్థి ఖాతాకు జమ చేయడం జరిగిందన్నారు. అలాగే 2023-24 సంవత్సరానికి గాను జిల్లాలోని 335 నోటిఫైడైన మసీదులలో పనిచేస్తున్న ఇమామంలకు నెలకు 10,000 చొప్పు న మౌజం లకు 5000 చొప్పున రూ 50.12లక్షలు ఆయా మసీదుల ఖాతాలో జమ చేయడం జరిగింది దని తెలిపారు. కార్యక్రమానికి ముందు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్నవిద్యార్థులకుకలెక్టర్‌చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి షేక్ ఇమ్రాన్,జిల్లా మైనార్టీ కార్పొషన్ ఈడి సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మయ్య ,కార్పొరేటర్లు షఫీ, అజ్మతుల్లా, ఆరిఫుల్లా, ఇతర కార్పొరేటర్లు, వైఎస్ఆర్సిపి నాయ కులు అఫ్జల్ ఖాన్, జిల్లా వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ దస్తగిరి, జిల్లా వక్ఫ్ బోర్డు వైస్ ప్రెసిడెంట్ రీజ్వాన్,మైనార్టీ నాయకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**కడప, మేజర్‌న్యూస్ :** చీకట్లపై వెలుగు సాధించే విజయానికి చిహ్నంగా.. హిందువులు సంప్రదాయంగా దేశవ్యాప్తంగా దీపావళిని కన్నుల పండువగా చేసుకోవడం ఆనవాయితీ. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ బాషా, జిల్లా ఇంఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఇంటింటా దీపాలు..రంగులవెలుగుల దీపపు కాంతులు.. శుభాలకు ప్రతిరూపాలుగా కనువిందు చేసే... దీపావళి పండుగ.. ఎన్ని కష్టాలు ఎదురైనా.. నిరాశ చెందకుండా...ఎదురునిలిచి పోరాడి విజయం వైపు నడవాలనే సందేశాన్నిసమాజానికిఅందిస్తుంది.జిల్లాలోఈ పండుగను ప్రతి ఒక్కరూ.. ఉన్నంతలో ఘనంగా.. ఆనందంగా చేసుకుంటారు. ఈ పండుగలో.. ప్రధాన వస్తువులు అయిన నూనె, పటాసులు, నిప్పు వంటి వాటితో జాగ్రత్తగా వ్యవహరిస్తూ.. పిల్లలు ..పెద్దల సమక్షంలో, యువత దుడుకుపాటు లేకుండా.. ఎలాంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా ఈ దీపావళిపండుగనుఆనందంగాజరుపుకోవాలనిసూచించారు.నిప్పుతో చెలగాటంఆడవద్దని,తగుజాగ్రత్తలుపాటించకపోతే...ఆనందాలలోగిళ్ళలో విషాదలనుచూడాల్సివస్తుందనే.. హెచ్చరికలను కూడా వారు తెలియజేశారు.

# దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

## ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఈ దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మదనపల్లె నియోజకవర్గం,పట్టణ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలకు పర్వదినాలే నిదర్శనమ న్నారు.మన పూర్వీకులు అందించిన సాం ప్రదాయాలను మనం ముందుకు తీసుకెళ్లాల న్నారు. హిందూ, ముస్లిం,క్రైస్తవులు కలసిమెలిసి పండుగలను నిర్వహించుకోవడం భారతదేశ లౌకికవాదానికి నిదర్శనమ న్నారు.నరక సంహారంతో ప్రజలు దీపావళి చేసుకున్నట్లు మనకు పురాణాలు చెబుతాయన్నారు.ప్రస్తుతం సమాజంలోని దీపావళి పండుగ ద్వారా చెడు చీకట్లు తొలగిపోయి,ప్రజల జీవితాల్లో ప్రకాశం రావాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యలు పట్టని వైసిపి ప్రభుత్వం

## టిడిపి నాయకులు...

**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని టిడిపి కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జి వి. ఎస్. అమీర్ బాబు, సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లె లక్ష్మిరెడ్డి, దుర్గాప్రసాద్ మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ మన్మోహన్ రెడ్డి విమర్శించారు. శనివారం 41వ డివిజన్ రవీంద్ర నగర్ లో బాబు భరోసా భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ప్రతి గడపకు కరపత్రాలు పంచుతూ చంద్రబాబు చేసిన అభివృద్ధి పై ప్రజలకు వివరించారు వివరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో జన్మభూమి కార్యక్రమంలో అన్ని వీధులకు సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత బాబు కే దక్కుతుందని తెలిపారు. రవీంద్ర నగర్ ప్రాంతం ప్రస్తుతం డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపైకి మురుగునీరు వచ్చి దోమలతో ప్రజలు అల్లాడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై భారాలు వేసి చెత్త పన్ను, నీళ్ల పన్ను, ఇంటి పన్ను, విద్యుత్ భారాలు ప్రజలపై మోపారని పేర్కొన్నారు.కార్యక్రమంలోటిడిపిఅధికారప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, నాయకులు ఓబుల్ రెడ్డి,జయరామిరెడ్డి, మేకల వెంకటేశ్ యాదవ్, నవీకోట శ్రీనివాసులు, మామిళ్ళశివ,రాజుయాదవ్,మురళి యాదవ్, వెంకటేష్, వీరభద్రయ్య, వెంకటరెడ్డి, రామసుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, జనసేన నాయకులు గౌస్ బాషా, సలీం, టిడిపి మహిళా నాయకులు చిప్పగిరి మీనాక్షి, నిర్మల, ఉమాదేవి,మల్లేశ్వరి,నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నిరుపేదల పెన్నిధి ఆపద్బాంధవుడు సాయినాథ్ శర్మకు ఘనంగా సన్మానం



**కమలాపురం మేజర్ న్యూస్ :** నిరుపేదల పెన్నిధి ప్రజాసేవకుడు రాష్ట్ర టిడిపి మాజీ కార్యదర్శి పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మ కు మెమొంటో ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేసిన కమలాపురం నియోజకవర్గం వల్లూరు మండలం బీచ్ వారిపల్లి శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ వారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వలన ప్రపంచమంతా అతలాకుతలమైన సమయంలో కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం లో ప్రజలకు నేనున్నానంటూ అన్నదానం, అత్యవసర పరిస్థితుల్లో ఆక్సిజన్ సిలిండర్స్ ప్రజలకు అందుబాటులో ఉంచి సేవ చేసిన గొప్ప ప్రజా నాయకుడు సాయినాథ్ శర్మ అన్నారు, ఆయన సేవలను గుర్తించి నీతి అయోగ్ సంక్షేమ మంత్రిత్వ శాఖ డాక్టరేట్ ప్రధానం చేయడం చాలా సంతోషకరమన్నారు, సేవ చేయడం దేవుడిచ్చిన వరంలా భావిస్తూ ప్రజలకు అండగా నిలబడే గొప్ప వ్యక్తి సాయినాథ్ శర్మ అన్నారు, ప్రజా సేవకుడు నిరుపేదల పెన్నిధి నిరుపేదల ఆపద్బాంధవుడు ను సన్మానించడం మాకు చాలా సంతోషకరమని అన్నారు, ప్రజలకు మీ సేవలు మరింత ఉపయోగపడాలని కోరుకుంటున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, శ్రీ రామరాజ్యం భజన బృందం అధ్యక్షులు పోలు ఓబుల్ రెడ్డి, కూన ఈశ్వర్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, చంద్ర చారిటబుల్ ట్రస్ట్ నెంబర్ రాంప్రసాద్ రెడ్డి, మీకోసం సేవా సంస్థ అధ్యక్షులు విష్ణువర్ధన్, శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అడ్వైజర్ అమర్నాథ్ రెడ్డి, రామయ్య, సూర్యచంద్రారెడ్డి, చంద్రారెడ్డి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు..



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద శనివారం అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. పేద ప్రజల అన్నదాత, చల్లా రాజగోపాల్ అనిపలువురు ఆశీర్వదిస్తున్నారు. దాదాపు 900 మందికి అన్నదానం కార్యక్రమంనిర్వహించినట్లు ఆయన తెలిపారు. పేద ప్రజల కడుపు నింపినపుడే తనకుతృప్తి ఉంటుందని ఆయన అన్నారు. అన్నం పరబ్రహ్మా స్వరూపం అని ప్రతిఒక్కరు తమకు తోచినంత సహాయం చేయాలని ఆయన అన్నారు. యువశక్తి యూనిట్ పాల్గొన్నారు

# విలక్షణ నటుడు చంద్రమోహన్ మృతికి సంతాపం



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** చిత్ర సీమలో 932చిత్రాలలోనటించి తెలుగు ప్రేక్షక హృదయాలలో విలక్షల నటుడుగా ముద్ర వేసుకున్నసినీ నటుడు చంద్ర మోహన్ మృతి పట్ల జిల్లా రచయితల సంఘము ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం తీవ్ర సంతాపం ప్రకటించారు. రంగుల రాట్నం చిత్రంతో రంగ ప్రవేశం చేసి పదహారేళ్ళ వయసు, సిరిసిరిము వ్వలు,సాయిబాబా శుభోదయం, జీవన తరంగాలు శంకరాభరణం వంటి అనేక చిత్రాలలో నటించి ప్రేక్షక హృదయాలలో శాశ్వత స్థానం స్థాపించుకున్న ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటని అన్నారు . ఆయన 1990, 1994 సంవత్సరాలలో ప్రొద్దు టూరురవి కళానికేతన్ వార్షి కోత్సవాలలోరెండు సార్లుపాల్గొన్నారని ప్రొద్దు టూరు కళాకారులతో ఎంతో పరిచయం ఉన్నందున ఆయన కర్ణాటకలో షూటింగువెళ్లేటప్పుడు మమ్మలను ఎర్రగుంట్లకుపిలిపించుకున్న సంఘటన ను గుర్తు చేసుకున్నారు ఆయన మరణం పట్లసం తాపం ప్రకటిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా నని తెలిపారు..